హైదరాబాద్ వార్త



గోల్కొండకోటలో హెరిటేజ్ వాక్

చార్మినార్,మే 20 ప్రభాతవార్త :
99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం ఖజానా భవనం నుంచి గోల్కొండ వరకు వారసత్వ నడక కార్యక్రమం జరిగింది.వారసత్వ పరిరక్షణ,సాంస్కృతిక సంపద సంరక్షణ,పౌర భాగస్వామ్యం మరియు బాధ్యతాయుత పర్యాటకంపై అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో మే నెల 20వ తేదీన గోల్కొండ కోట వరకు హెరిటేజ్ వాక్‌ను నిర్వహించారు.ఈ హెరిటేజ్ వాక్‌లో రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ ఎల్.రంజిత్ నాయక్, హెరిటేజ్ తెలంగాణ డైరెక్టర్ అర్జునరావు,నిధిమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట రమణ,మీ సేవ కమిషనర్ రవి కిరణ్,జూపార్కు డైరెక్టర్ డాక్టర్ సునీల్ ఎస్ హీరామత్,ఇంటాక్ జాతీయ కార్యవర్గ సభ్యులు వేద కుమార్‌తో పాటు పర్యాటక,హెరిటేజ్ తెలంగాణ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హెరిటేజ్ వాక్‌లో పాల్గొన్న టూరిజం,హెరిటేజ్,అటవీ శాఖల అధికారులు

తల్లీ..జరభద్రం!

-అపరిచితులను నమ్మొద్దు ..ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వాడకంలోనూ జాగ్రత్తలు అవసరం

-మహిళలు,యువతులపై పెరుగుతున్న వేధింపులు -అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచన

హైదరాబాద్, మే 20,ప్రభాతవార్త:
మహిళలపై విద్యార్థినీలపై రోజురోజుకూ వేధింపులు పెరిగిపోతూ న్నాయి. ఈమెయిల్,ఫేస్‌బుక్ ,వాట్సాప్‌లతో మహిళలను బెదిరిస్తు న్న కేసులు కామన్ అయ్యింది. ఇప్పటివరకు వేధింపులకు గురవు తున్న బాధితుల్లో ఎక్కువశాతం సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్,కాలేజీ విద్యార్థులే ఉన్నారు. అయితే మగవారితో ఉన్న చిన్న చిన్న పరిచ యాలతోనే వేధింపులకు గురవుతున్నారని పోలీసుల దర్యాప్తులో తేలుతుంది. దేశంలో ప్రతిమూడు నిమిషాలకు ఒక నేరం జరుగు తూనే ఉంది.ముఖ్యంగా మహిళలు,చిన్నపిల్లలపై అఘాయిత్యాలు పెచ్చుమీరుతున్నాయి. మారిన సామాజిక పరిస్థితులు, స్థితిగతుల మూలంగా ఎక్కువగా అత్యాచారానికి గురయ్యే విధంగా పురిగొల్పు తున్నాయి.తండ్రి స్థాయిలో ప్రేమానురాగాలు పంచాల్సినవారే పైశాచికంగా లైంగిక దాడులకు పాల్పడమనేది ఊహించుకోలేని పరిస్థితి. ఇలాంటి వేధింపులు భరించలేక కొంత మంది ఆత్మహ త్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి.

టీతాగుదామని తీసుకెళ్లి..

హైదరాబాద్‌లోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. టీ తాగుదామని బీటెక్ విద్యార్థినిని బయటకు తీసుకొ చ్చిన క్లాస్‌మేట్.. తన రూమ్‌కి తీసుకెళ్లి మద్యం తాగించాడు. ఆ మత్తులో ఉండగానే ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. వివరా ల్లోకి వెళ్తే.. యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్‌కు చెందిన ఉడుతల విజయ్ ఇబ్రహీంపట్నంలోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అదే క్లాస్‌లో చదువు తున్న ఓ యువతితో అతనికి స్నేహం ఉంది. ఆపరిచయంతోనే ఈ నెల 14వ తేదీన రాత్రి టీతాగుదామని పిలిచాడు. అందుకు ఆమె అంగీకరించడంతో తన కారులో దిల్‌సుఖ్‌నగర్ తీసుకెళ్లాడు. అనం తరం ఇబ్రహీంపట్నం తిరిగి వస్తుండగా మార్గమధ్యలో మద్యం కొనుగోలు చేశాడు. ఆ తర్వాత బీడీఎస్ రోడ్డులోని నిర్మానుష్య ప్రదేశానికి యువతినిక తీసుకెళ్లాడు. అక్కడ యువతితో అతను మద్యం తాగించాడు. మద్యం మత్తులో ఉన్న ఆమెను తన గదిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు.తెల్లారి మత్తు దిగిన తర్వాత లేచి చూసేసరికి తనపై అత్యాచారం జరిగిందని బీటెక్ విద్యార్థిని గుర్తిం చింది. స్నేహితుడు అని నమ్మి వస్తే ఇంతటి ఘోరానికి పాల్పడ తాడా? అని ఆమె తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ క్రమంలోనే ఈ నెల 17వ తేదీన ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితు డిని సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

సామాజిక మాధ్యమాలతో జాగ్రత్త..

ఫేస్‌బుక్,వాట్సాప్ తదితర సామాజిక మాధ్యమాల ప్రభావ విస్తృతి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పెద్దలే కాదు పాఠశాల స్థాయి పిల్లలూ వీటిని వినియోగిస్తున్నారు. సమాచార మార్పిడిలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మాట వాస్తవమే అయినా..పరువు తీసే విషయంలో ఈమాధ్యమాలు ముందుంటున్నాయి. ముఖ్యంగా అమ్మాయిలు వీటి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. భర్తతోనో, ప్రియుడితోనో సన్నిహితంగా ఉన్నప్పుడు పొరపాటున చిత్రాలు, వీడియోలు తీసుకుంటే భవిష్యత్తులో ఆదృశ్యాలే పరువు తీసే కాలనాగులై కాటేస్తుంటాయి. సంబంధాలు బాగున్నప్పుడు పర్వాలే కున్నా..ఒక వేళ చెడిపోతే ఆదృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారమై పరువు బజారుకీడుస్తున్నాయి. మరోవైపు సామాజిక మాధ్యమాల్లో అందమైన అమ్మాయిలు కనబడితే చాలు నగ్నచిత్రా లు మార్ఫింగ్ చేసి బెదిరించే కేటుగాళ్లు ఈమధ్యకాలంలో పెరిగి పోయారు. దీనికితోడు వాట్సప్‌లకు అసభ్య సందేశాలు పంపిస్తూ వేధింపులకు గురిచేసే కేటుగాళ్లకూ కొదవలేదు. ఈనేపథ్యంలో సామాజిక మాధ్యమాల వినియోగంలో అమ్మాయిలు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఏర్పడింది.

ప్రజల విశ్వాసంతోనే అధికారులకు గుర్తింపు

- అనుబంధం ఉంటేనే వాస్తవ పరిస్థితులపై అవగాహన

-ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లతో హైడ్రా కమిషనర్ రంగనాథ్

డిప్యూటీ కలెక్టర్ల శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:
ప్రజాసేవలో నిబద్ధత, పరిపాల నలో పారదర్శకత, ప్రజల సమ స్యల పరిష్కారంలో చొరవ చూ పించినప్పుడే అధికారులకు మం చి గుర్తింపు లభిస్తుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నా రు. ప్రతి నిర్ణయంలో ప్రజల సంక్షేమమే అధికారుల ప్రధాన లక్ష్యం కావాలని సూచించారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరు ల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం దిశానిర్దేశం చేశారు. సమస్యను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడం తో పాటు ప్రజలతో ప్రత్యక్ష అనుబంధం ఉన్నప్పుడే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయన్నారు. క్షేత్రస్థాయి లో ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టడం ద్వారా ప్రజల విశ్వాసం పొందవచ్చునని చెప్పారు. ప్రతి నిర్ణయంలో నిష్పక్షపాత ధోరణి పాటిస్తూ ప్రజల ప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకో వాలన్నారు. ఉద్యోగాన్ని హోదాగా కాకుండా బాధ్యతగా భావించి సేవా దృక్ప థంతో ముందుకు సాగాల ని హైడ్రా కమిషనర్ సూచించారు.భూముల పరిరక్షణ మరియు ఆక్రమణల తొలగింపు" అంశంపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రభుత్వ భూముల సంరక్షణలో రెవెన్యూ అధికారుల పాత్ర, భూ ఆక్ర మణల నివారణకు అనుసరించాల్సిన చట్టపరమైన విధానాలు, ఫీల్డ్ స్థాయి లో ఎదురయ్యే సమస్య లను వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని భూ రికార్డుల నిర్వ హణ.. వివరాలను పొందు పరచడంలో చొరవ చూపాలన్నారు. అధికార విధులు నిర్వహించడంలో మీ ప్రత్యేకత కనప డాలని..మీకంటూ ఒక బ్రాండ్ సృష్టించా లన్నారు.నిజాయతీ. నిబద్ధత, పారద ర్శకతతో వ్యవహ రించి..విధులకు న్యాయం చేస్తున్నామనే భావన ఒత్తిడిని దూరం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు ఆసక్తిగా పాల్గొని వివిధ అంశాలపై సందేహాలను ని వృత్తి చేసుకున్నారు. హైడ్రా కార్యకలాపాలపై ఆరాతీశారు. ఆక్రమణలు తొలగించి నప్పుడు ఎదు రయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిపాలనాపరమైన ఇబ్బందులపై ఆరాతీశారు. చెరువుల పునరు ద్ధరణతో పాటు.. వర్షాకాలంలో వరదల కట్టడికి హైడ్రా తీసుకుంటున్న చర్యలను తెలుసుకున్నారు.

అభివృద్ధి పనులను సమీక్షించిన ప్రజాప్రతినిధులు

చాంద్రాయణగుట్ట, మే 20, ప్రభాతవార్త : పరిష్కారానికి నోచుకోని సమస్యలు, రానున్న బక్రీద్ పండుగకు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్సీ మిర్జా రియాజుల్ హసన్ అఫండి, యాకుత్‌పురా శాసనసభ్యులు జాఫర్ హుస్సేన్ మేరాజ్‌లు బుధవారం జీహెచ్‌ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ సత్యనారాయణ, వివిధ విభాగాల అధికారులతో కలిసి సమీక్షించా రు. నర్కి పూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రాజెక్ట్స్, అభివృద్ధి నిర్మాణ పనులు, ఇంజనీరింగ్, పారిశుధ్యం, టౌన్ ప్లానింగ్, అర్బన్ బయోడైవర్సిటీ, వీధి దీపాలు తదితరాలపై ఇరువురు ప్రజా ప్రతినిధులు చర్చించారు. వార్షాకాలం ప్రారంభం నాటికి నాలాలో పూడికతీత పనులు పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి, నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈనెల 28న జరుపుకునే బక్రీద్ పండుగకు పారిశు ధ్య సమస్య తలెత్తకుండా ప్రత్యేక బృందాలను నియమించాలని, ఇంటింటికి గార్బేజ్ కవర్లను పంపిణీ చేయాలని, జంతు వ్యవర్థాలను ఎప్పటికప్పుడు ప్రత్యేక వాహనాలలో తరలించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జోనల్ అర్బన్ బయో డైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ దేవజ, ఇంజనీరింగ్ విభాగం ఇంచార్జ్ ఎస్ఇ ఇందిరా దేవి, మలేరియా ఎస్‌ఈ నామాల శ్రీనివాస్, యాకుత్‌పురా సర్కిల్ ఈఈ యాదగిరి, శానిటేషన్ డిఈలు రంజిత్‌రెడ్డి, శ్రీరాములు, టౌన్ ప్లానింగ్ ఎసిపి శ్రీధర్‌రెడ్డి, రాంకీ సంస్థ ఇంచార్జి నంద కిషోర్, డిఈలు, ఏఈలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు, బక్రీద్ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్సీ మిర్జా రియాజుల్ హసన్ అఫండి, ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్‌లు

ప్రైవేట్ 'డయాగ్నొస్టిక్స్' దోపిడీ

-వాస్తవ ధరలకంటే రెండింతలు వసూళ్లు
-ఒకేపరీక్షకు రెండుల్యాబ్‌లల్లో వేర్వేరు రిపోర్టులు
-తాము రాసిన దగ్గరికే వెళ్మాలంటున్న డాక్టర్లు
-ఇబ్బందిపడుతున్న రోగులు

హైదరాబాద్, మే 20 ,ప్రభాతవార్త:
ఉప్పల్ ప్రాంతానికి చెందిన నరేష్ ఆప్రాంతంలో పేరుమోసిన ఓప్రైవేట్ దయాగ్నోస్టిక్స్ సెంటర్ బ్రాంచిలో కాల్షియం టెస్ట్ చేయించుకుని ఆరిపోర్టు ను సికింద్రాబాద్‌లోని ఓకార్పొరేటర్ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడ ఆరిపోర్టులో కాల్షియం ఎక్కు వగా ఉందని డాక్టర్ చెప్పారు. అయినప్పటికి రిపో ర్టుపై అనుమానం వచ్చి అదేఆసుపత్రిలో టెస్ట్ చేయించగా రిపోర్టు నార్మల్‌గా వచ్చింది. దీంతో ఉప్పల్ దయాగ్నోస్టిక్స్ సెంటర్‌లో చేయించిన రిపోర్టు తప్పుగా ఉందని డాక్టర్ నిర్ధారించారు. ఇది కేవలం ఒక నరేష్‌కే కాదు తరచూ నగరంలో వివిధ దయాగ్నోస్టిక్ సెంటర్లకు వెళ్తున్న రోగులకు జరగుతున్న సంఘటనలు.. ఒకేరకమైన టెస్ట్‌కు వివిధ దయాగ్నోస్టిక్ సెంటర్లలో వేర్వేరు రిపోర్టు లు రావడంతో పలువురు రోగులు ఆశ్చర్యం వ్య క్తం చేస్తున్నారు. తప్పుడు రిపోర్టుల వల్ల మందు లుతిని లేనిరోగాలు తెచ్చుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

అడ్డగోలు రేట్లు..

ప్రైవేట్ ల్యాబ్‌ల నిర్వాహకులు వాస్తవ ఫీజుకం టే రెండు మూడు రెట్లు ఎక్కువగా వసూలు చే స్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. బాధితుల అవ సరాన్ని భట్టి రేట్లు పెంచేస్తున్నారు. వాస్తవానికి ఏటెస్టుకు ఎంత వసూలు చేయాలనేది ఖచ్చితంగా బోర్డు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ చాలా ల్యాబ్‌లలో అలాంటి బోర్డులు కనిపించడం లేదు. మరోవైపు ప్రైవేట్ ఆసుపత్రులకు వస్తున్న బాధి తులను అక్కడి వైద్యులు ఖచ్చితంగా పలానా స్కానింగ్ సెంటర్‌కే వెళ్ళాలని రిఫర్ చేస్తున్నారు. మరికొన్ని ఆసుపత్రుల్లో తమకు కమిషన్లు వస్తాయని అంబులెన్స్‌లో తీసుకెళ్ళి చేయించుకుని తీసుకువస్తున్నారు. దీంతో గర్భిణీలు, రోగులు ఆర్థికంగా సతమతమవుతున్నారు.

కనిపించని రేడియాలజిస్టులు..

వాస్తవానికి ప్రతి ల్యాబ్, స్కానింగ్ సెంటర్లలో రేడియాలజిస్టు తప్పనిసరిగా ఉండాలి. రోగిని స్కానింగ్ తీసి సంబంధించిన రిపోర్టు ఆరేడియాల జిస్టు ద్వారానే అందజేయాలి. కానీ కొన్ని స్కానిం గ్ సెంటర్లలో రేడియాలజీ డాక్టర్ పేరుతో ఒక క్యాబిన్, ఒక నేమ్‌బోర్డు ఏర్పాటు చేసి ఉంచుతు న్నారు. కానీ అక్కడ డాక్టర్ మాత్రం కనిపించదు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ఆ రేడియాల జిస్టు డాక్టర్ల పేర్లను, లెటర్‌ప్యాడ్‌లను వాడుకుం టూ వారికి కొంత సొమ్మును ముట్టచెప్పుతు న్నారు. ఇలా టెస్టులు మాత్రం అవగాహన లేని సిబ్బందితో చేయిస్తూ రిపోర్టులు ఇచ్చి పంపుతు న్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిటీస్కానింగ్ సెంట ర్లలో నిలువుదోపిడీ జరుగుతున్నా వైద్య ఆరోగ్యశాఖ కన్నెత్తి చూడటం లేదు.

అత్తాపూర్‌లో జరిగిన కిడ్నాప్ కేసు సుఖాంతం

-మహిళ స్టేట్‌మెంట్ ఆధారంగా చర్యలు తీసుకుంటాం

-రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ వెల్లడి

అత్తాపూర్ మే20,ప్రభాతవార్త :
ఓ యువతిని అర్ధరాత్రి అందరూ చూస్తుండగానే థార్ కారులో బల వంతంగా ఎక్కించుకొని నలుగు రు యువకులు కిడ్నాప్‌కు పాల్పడా రంటూ వచ్చిన సమాచారంతో రంగంలో దిగిన డిసిపి శ్రీనివాస్ ,పోలీసు సిబ్బందితో కలిసి గాలిం పు చర్యలు చేపట్టారు.బుధవారం మధ్యాహ్నం వరకు సాగిన గాలింపుతో మహిళను ఎట్టకేళ్లకు గుర్తించి కేసును సు ఖాంతంగా ముగించినట్లు డిసిపి శ్రీనివాస్ తెలిపారు. డిసిపి కార్యాలయంలో రాజేం ద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్,సిఐ నాగేశ్వర్ రావుతో కలిసి డిసిపి శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. మలక్‌పేట్‌కు చెందిన ఓ మహిళ ప్రైవేటు ఉద్యోగి కాగా ఆమె తన ఉద్యోగం ముగించుకుని ఆటోలో ఇంటికి వస్తున్న సమయంలో ఆమెకు తెలిసిన వారే వెంబడించారు. దీంతో ఆమె అత్తాపూర్ జాయి ఆస్పత్రి వద్ద ఆటో దిగింది.ఈ క్రమం లో స్నేహితులు వచ్చి కారులో ఎక్కించుకోవడానికి ప్రయత్నం చేగా ఆమె జాయి ఆస్పత్రిలోకి పరిగెత్తింది. ఆమెను వెంబడించిన నలుగురు తెలిసిన యువకులు ఆస్ప త్రిలోంచి బలవంతంగా తార్ కార్లో ఎక్కించుకుని వెళ్లిపోయారు. ఇ ఉదాంతం అంతా మంగళవారం రాత్రి 10.50గంటల సమయంలో చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఆస్పత్రి వారు ఇచ్చిన సమాచారంతో అత్తాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరు కుని పరిశీలించి అక్కడ జరిగిన వివరాలను సేకరించారు. వెంటనే ఆమె కిడ్నాప్ అయినట్లు గ్రహించి నగరంలోని పోలీసులను అప్రమత్తం చేశారు. అనంతరం ఆస్పత్రి లోని సీసీ కెమెరాలను పరిశీలించగా నలుగురు యువకులు తమ వెంట తెచుకున్న తార్ కారు నెంబర్ లేక పోవడంతో పోలీసులు మరింత అప్రమత్తం చేశారు. రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు పోలీసులు అన్ని కోణాలలో దర్యాపు చేపట్టి కిడ్నాప్ అయిన మహిళను మలకొపేటలోని వారి ఇంట్లో ఉన్నట్లు పోలీసులు గుర్తిం చారు.దీంతో అంత ఊపిరి పీల్చుకున్నారు.ఆమె స్టేషన్‌కు పిలిపించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయడంతో జరిగిందని స్టేట్‌మెంట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని కేసు దర్యాప్తు చేస్తున్నామని మరిన్ని వివరాలు అతి త్వరలో తెలియజేస్తామని డిసిపి శ్రీనివాస్ తెలిపారు

కుటుంబ కలహాలతో బావను హత్య చేసిన బావమరిది

వనస్థలిపురం. మే.20.ప్రభాతవార్త
కుటుంబ కలహాలతో అక్కను తరచుగా వేధిస్తున్నాడని బావను బావమరిది కొట్టి హత్య చేసిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానికులు ,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బి.యన్.రెడ్డి.నగర్ లో నివాసముంటున్న గురు వెంకటేష్ (31).కు స్వప్న తో వివాహం జరిగింది. వీరికి ము గ్గురు పిల్లలు. కాగా తరచుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండటంతో, ఇద్దరు వేరు వేరుగా ఉంటున్నారు.స్వప్న పిల్లలతో కలిసి వనస్థలిపురం రైతుబజార్ సమీపంలో గల డబుల్ బెడ్ రూమ్స్ లోని 7 అంతస్తులో నివాసముంటున్న తమ్ము డు పాండు దగ్గర ఉంటుంది.ఈ నేపద్యంలో వెంకటేష్ మంగళవారం రాత్రి సుమారు 11 గంటల సమయం లో తన పిల్లలను చూడడానికి పాండు ఇంటికి వచ్చాడు. వెంటనే పాండు మళ్ళీ ఎందుకు వచ్చావని బావ వెంకటేష్ ను కొట్టుకుంటూ 3 వ అంతస్తుకు తీసుకువచ్చాడు. అక్కడేవున్న పాండు స్నేహితుడు జగదీష్ తో సహా వెంక టేష్ బతికివుంటే ఇలాగే ఇబ్బధులు పెడతాడాని ముఖం పై కొట్టుకుంటూ సెల్లార్ లో కి తీసుకువచ్చి హత్య చేశారు.సమాచారం అందుకున్న వనస్థలిపురం పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి ,మృతదేహన్ని ఉస్మానియా ఆసుపత్రి కి తరలించి,దర్యాప్తు చేస్తున్నారు.

మెడికల్‌షాప్‌ల బంద్ విజయవంతం

సికింద్రాబాద్‌లో మెడికల్ షాప్‌లను బంద్ చేయిస్తున్న మెడికల్‌షాప్ యూనియన్ ప్రతినిధులు

కంటోన్మెంట్,మే 20 ప్రభాతవార్త: ఆన్‌లైన్ మందుల అమ్మకాలను నిలిపివేయాలని, కార్పోరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను నియంత్రిం చాలని, ఈ ఫార్మసీలు ఇస్తున్న బారీ డిస్కౌంట్లకు నిరసనగా తెలంగాణ కెమిస్ట్స్,డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తం గా నిర్వహించిన మెడికల్‌షాప్‌ల బంద్‌లో భాగంగా గురువారం సికింద్రాబాద్, కంటోన్మెంట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న మెడికల్ షాప్‌లను మూసి వేశారు. ఆయా ప్రాంతాల్లో మెడికల్‌షాప్‌లను బంద్ చేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ మెడికల్‌షాప్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి రాజశేఖర్‌లు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో అత్యవసర నిబంధ నలకు సంబంధించిన జి.ఎస్.ఆర్.220 (ఈ)ని తక్షణమే ఉపసంహ రించుకోవాలని, ఈ ఫార్మసీ నిబంధనలకు సంబంధించిన జి.ఎస్. ఆర్.217ను రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి రాజేశ్వర్,ప్రతినిధులు రవి, రమేష్, నాగేష్,బాలాజీ,సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్ టికెట్ల కోసం సన్ నెట్వర్క్ కార్యాలయంలో బెదిరింపులు

జూబ్లీహిల్స్, మే 20, ప్రభాతవార్త: ఐపీఎల్ టికెట్ల కోసం బెదిరింపు లకు పాల్పడిన పలువురిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్-82లోని ఫీనిక్స్ లిథోస్ భవనంలో ఉన్న సన్ టీవీ నెట్వ ర్క్ కార్యాలయానికి ఈ నెల 15న కురెళ్ల మహేష్‌కుమార్ తన అనుచరులతో కలిసి వెళ్లాడు. ఈ నెల 22న జరగనున్న ఐపీఎల్ మ్యాచ్‌కు సంబంధించిన 13 టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. నిందితులు బలవంతంగా కార్యాలయంలోకి ప్రవేశించి అక్కడి భద్రతా సిబ్బందిని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యాల యంలో పనిచేస్తున్న రిసెప్షనిస్టును భయభ్రాంతులకు గురిచేసి అక్క డ గందరగోళం సృష్టించినట్లు తెలిపారు. అనంతరం ఛానల్ హెడ్ కిరణ్‌కు ఫోన్, వాట్సాప్ ద్వారా బెదిరింపులకు పాల్పడి టికెట్లు ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిం చారు. గతంలో 2025 ఐపీఎల్ సీజన్ సమయంలో కూడా ఇదే తర హాలో బెదిరింపులకు పాల్పడి పది టికెట్లు తీసుకెళ్లినట్లు సన్ నెట్ వర్క్ మేనేజర్ బాలకృష్ణ జూబ్లీహిల్స్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యా దులో పేర్కొన్నారు. నిరంతర బెదిరింపుల కారణంగా తాము, తమ సిబ్బంది భయాందోళనలకు గురవుతున్నామని, తమకు రక్షణ కల్పిం చడంతో పాటు న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జల్సాల కోసం ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్న మైనర్లు

-మైనర్లతో సహా నలుగురు పాత నేరస్తుల అరెస్టు
-పది లక్షల విలువైన ద్విచక్రవాహనాలు స్వాధీనం
-7 పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలు..!

వివరాలు వెల్లడిస్తున్న ఏసిపి బాల గంగిరెడ్డి

కొంపల్లి, మే 20, ప్రభాతవార్త
జల్సాలకు మరిగి ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు మైనర్లతో సహా నలుగురు పాత నేరస్తులను బుధవారం బాచుపల్లి పోలీసులు అరెస్టు చేసి 10 లక్షల విలువైన10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని ఏడు పోలీస్ స్టేషన్ల పరిధిలో ద్విచక్ర వాహనాలను తస్కరించిన చోరులు ఎట్టకేలకు బాచుపల్లి పోలీసులకు వలలో చిక్కారు. ఈ విషయమై బుధవారం కుత్బుల్లాపూర్ ఏసిపి బాల గంగిరెడ్డి బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం బుధవారం ఉదయం ఏడు గంటలకు బాచుపల్లి పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ సమీపంలో ఇద్దరు మైనర్లు అనుమానాస్పదంగా పోలీసులకు చిక్కారు. వీరిని ప్రశ్నించడంతో వాహనాల చోరీ కేసులు వెలుగు చూశాయి. మైనర్లు ఇచ్చిన సమాచారం మేరకు మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మన్నేప ల్లికి చెందిన దాసరి సురేష్ (19), అదే గ్రామానికి చెందిన దాసరి మహేష్ (20) మరో ఇద్దరు మైనర్లతో కలిసి తాము జల్సాలు చేయడానికి ద్విచక్ర వాహనాలను చోరీ చేసి అమ్ముకుని నగరంలో తిరుగుతూ ఎంజాయ్ చేసేవా రు. మద్యం సేవించడం, సిగరెట్లు కాల్చడం, నగరంలో తమకు నచ్చిన ద్విచక్ర వాహనాలపై ప్రయాణాలు చేస్తూ ఆనందంగా గడిపేవారు. వీరి పై బాచుపల్లి, పేట్ బషీరాబాద్, దుండిగల్, జీడిమెట్ల, అల్వాల్, కూకట్‌పల్లి, నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు చోరీ కేసులు నమోదయ్యాయి. తస్కరించిన వాహనాలను అమ్ముకొని కొత్తగా దొంగలించిన వాహనాలపై నగరంలో ఆవారాగా తిరిగే వీరిని బుధవారం ఉదయం బాచుపల్లి పోలీసులు అరెస్టు చేసి వారు చోరీ చేసిన సుమారు 10 లక్షల విలువైన పది వాహ నాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీలలో పాలుపంచుకున్న ఇద్దరు మైనర్లను వారి భవిష్యత్తు దృష్ట్యా పోలీసులు వారి వివరాలను వెల్లడిం చలేదు. అయితే వారిని బాల నేరస్తుల కేంద్రానికి తరలించినట్లు సమాచారం. సమయస్ఫూర్తితో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు బాల నేరస్తులను అదుపులోకి తీసుకోవడంతో ద్విచక్ర వాహనాలు చోరులను బాచుపల్లి పోలీసు లు అరెస్టు చేయగలిగారు. కాగా నిందితులు దాసరి సురేష్, దాసరి మహేష్ లు ప్రస్తుత నివాసం అల్వాల్‌లోని వడ్డెర బస్తీలో నివసిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. దాసరి సురేష్ జప్తో డెలివరీ బోయ్‌గా పనిచేసే వాడని పోలీసులు తెలిపారు. నిందితులపై నమోదైన కేసులు 2025, 2026 సంవత్సరములోని అంటే సుమారు ఒకటిన్నర సంవత్సరంలోనే 7 ద్విచక్ర వాహన చోరీ కేసులు నమోదు కావడం గమనార్హం. నిందితులిద్దర్నీ రిమాం డ్‌కు తరలించి, బాల నేరస్తులు ఇద్దరిని బాల నేరస్తుల క్యాంపుకు తరలిం చినట్టు పోలీసులు వివరించారు. విలేఖర్ల సమావేశంలో బాచుపల్లి ఇన్స్‌పెక్టర్ సి.సతీష్ కుమార్, బాచుపల్లి డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ ఎన్. సురేష్, క్రైమ్ ఎస్ఐ ఎన్ వెంకట్ రాథోడ్, బాచుపల్లి పోలీసు అధికారులు, క్రైమ్ పోలీస్ సిబ్బంది పి. రాజు, టి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. అతి తక్కువ సమయంలో సమయ స్ఫూర్తితో వ్యవహరించి 10 లక్షల విలువైన చోరీ సొత్తును రికవరీ చేసి, నలుగురు పాత నేరస్తులను అరెస్టు చేసిన బాచుపల్లి పోలీసులను కుత్బుల్లా పూర్ ఏసిపి బాల గంగిరెడ్డి అభినందించారు. రికవరీ చేసిన వాహనాలను పోలీసులు విలేకరులకు ప్రదర్శించారు. యమహా వాహనం 1, యాక్టివా 12 5 .1, స్కూటీ 1, హోండా యాక్టివా స్కూటీ 1, డియో బైక్ 1, బి.ఆర్ వాహనం 1, పల్సర్ 1, యమహా 2. మొత్తం 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గోరక్ష కార్యకర్తల అరెస్టులపై ఆగ్రహం

గోరక్ష కార్యకర్తలను కుల్సుంపుర పోలీస్ స్టేషన్‌కు తరలించిన దృశ్యం

మూసాపేట, మే 20, ప్రభాతవార్త

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బబ్బుగూడ ప్రాంతంలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్న అక్రమ గోవుల తరలింపులు, గోవధ, అక్రమ క్రయవిక్రయాలకు వ్యతిరేకంగా నిర్వహించనున్న చలో బబ్బుగూడ కార్యక్రమానికి పిలుపునిచ్చిన గోరక్ష కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు. గురువారం తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో కార్యకర్తలను వారి ఇళ్ల వద్ద నుంచే అదుపులోకి తీసుకుని, ముందుగా సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు, అనంతరం కుల్సుంపుర పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిలో కంచి మహేందర్, కృష్ణా గౌడ్, భార్గవ్ గౌడ్, హరి ప్రసాద్, విజయ్, గోగికర్ రోహిత్ ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోరక్ష కార్యకర్తలు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపేందుకు సిద్ధమైన గోభక్తుల గొంతును అణచివేయాలని ప్రభుత్వం, పోలీసులు ప్రయత్నించడం దురదృష్టకరమని అన్నారు. అక్రమ కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ఉద్యమకారులనే లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోవుల సంరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని, గోరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కార్యకర్తలు స్పష్టం చేశారు.

23న అఖండ 34వ తాళసప్తాహ మహోత్సవం ప్రారంభం

చాంద్రాయణగుట్ట, మే 20, ప్రభాతవార్త : ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి వచ్చే అధిక మాసాన్ని (పురుషోత్తమ మాసం) పురస్కరించుకొని ఈనెల 23వ తేదీ శనివారం నుండి 30వ తేదీ శనివారం వరకు శ్రీ పాండురంగ విఠలేశ్వర్ అఖండ 34వ తాళసప్తాహ (నిరంతరంగా వారం రోజులు) మహోత్సవం – 2026ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ పురోహితులు గోళ్ళ నరహరి శర్మ, ఎ.విజయ్ కుమార్ల ఆధ్వర్యంలో చాంద్రాయణగుట్ట శ్రీ దేవి దేవాలయంలోని శ్రీ పంచాయతన బాల విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో అఖండ తాళ సప్తాహం జరుగుతుందన్నారు. 23వ తేదీ శనివారం ఉదయం 9గంటలకు గణపతి పూజ, కంకణ బంధనం, అఖండ దీపారాధన, నవగ్రహారాధన, తాళమృదంగాది పూజ, భాగవత పూజ, పాండురంగ విఠలేశ్వరుని పూజ, అఖండ తాళ భజన ప్రారంభం, 30వ తేదీ శనివారం తెల్లవారు జామును 5 గంటలకు కాగడ హారతి, 9గంటలకు అఖండ తాళ పరిసమాప్తి, విఠలేశ్వరుని సేవ ఊరేగింపు, గోపాల కాల్వ, అన్నదానం తదితర పూజా కార్యక్రమాలుంటాయని పేర్కొన్నారు. తొలి రోజు నుండి చివరి రోజు వరకు నిరంతరాయంగా భజన కార్యక్రమాలుంటాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ పాండురంగ విఠలేశ్వరుని అనుగ్రహానికి పాత్రులు కాగలరని కోరారు.

మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన

పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంపును నిరసిస్తూ గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బింగి సాయికీర్త్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసిన దృశ్యం

చిక్కడపల్లి మే 20 (ప్రభాతవార్త) : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోలియం ఉత్పత్తుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బింగి సాయికీర్త్ ఆధ్వర్యంలో స్థానిక జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ జాన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ, మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్యుడి నడుం విరుస్తున్నారని ఈ సందర్భంగా నేతలు మండిపడ్డారు. ఈ నిరసన ప్రదర్శనలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారిశెట్టి నరసింగ రావు, గుర్రం శంకర్, అభిషేక్ కెన్నెడీ, అమరం వినోద్, నరసింగరావు, రాజేష్, సాయిరాం, బాబు రావు, సతీష్, శ్రీను మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యతతో సిసి రోడ్ల పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే ముఠా గోపాల్

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి మే 20 (ప్రభాతవార్త) : బాగ్ లింగంపల్లి డివిజన్ పరిధిలోని అంబేద్కర్ కాలేజీ పక్క వీధిలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ బుధవారం జిహెచ్ ఎం సి డీఈఈ గీత తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్ల ఆధునీకరణకు, మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. అంబేద్కర్ కాలేజీ పరిసర ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ సీసీ రోడ్డు పనులను మంజూరు చేయించామని, వీటిని అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా అలసత్వాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, బిఆర్ఎస్ నేతలు వెంకటకృష్ణ (బబ్లూ), దామోదర్ రెడ్డి , రత్నాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, ముచకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జలమండలిలో 'గుర్తింపు సంఘానికి' మోగిన ఎన్నికల నగారా

- ఎంప్లాయిస్ యూనియన్‌కు మేవా మద్దతు

- సెక్షన్ కార్యాలయాల నుండి ప్రచారం షురూ

తన కార్యాలయంలో రాజిరెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే బలాల

చాంద్రాయణగుట్ట, మే 20, ప్రభాతవార్త : హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి) గుర్తింపు యూనియన్ కోసం ఎన్నికల నగారా మోగింది. జూన్ ఆరున ఎన్నికలు జరుగనున్నాయి. వివిధ యూన్‌యన్లు ఎన్నికల్లో పోటీ పడేందుకు సమాయత్తం అవుతున్నాయి. తెలంగాణ జల మండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి ఒకడుగు ముందుకు వేసి తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. పాతబస్తీలోని మొఘల్‌పురా సెక్షన్ ఉద్యోగులతో సమావేశమైయ్యారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను, న్యాయమైన డిమాండ్లను విన్నారు. జలమండలి ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు, ఓటములను శాసించే ముస్లీం ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (మేవా) మద్దతు కోరారు. సమావేశం నుండి నేరుగా మలక్‌పేట్ శాసనసభ్యులు, మేవా వైస్ చైర్మన్ అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల నివాసానికి వెళ్ళారు. అతని మద్దతును కూడ గట్టారు. ఎమ్మెల్యేను సన్మానించారు. ప్రతిగా ఎమ్మెల్యే బలాల, రాజిరెడ్డిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ మేవా బలపర్చిన ఎంప్లాయిస్ యూనియన్ ప్యానల్‌ను గెలిపించాలని సూచించారు. జలమండలి ఉద్యోగుల సమస్యలు, న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే యూనియన్‌ను అండగా నిలవాలన్నారు. కాగా జలమండలిలో ప్రతి నెల ఎంతో మంది ఉద్యోగ విరమణ చేస్తున్నారు. దీంతో ఉద్యోగుల సంఖ్య క్రమేణ తగ్గుతూ పోతుంది. నియామకాలు చేపట్టక పోవటంతో ఉన్న శాశ్వత ఉద్యోగులతో నెట్టుకు వస్తున్నారు. గతంలో ఐదు వేల వరకు ఉన్న ఉద్యోగులు నాలుగు నుండి మూడు వేలకు తగ్గిపోయారు. వీరికే ఎన్నికలలో ఓటు వేసే అవకాశం ఉంది. అధిక శాతం ఉద్యోగులు ఏ యూనియన్ వెంట ఉంటే వారు విజయం సాధించినట్లే. ఎమ్మెల్యే బలాలను కలిసిన వారిలో మేవా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అక్తర్ అలీ, ఉద్యోగులు మజహారుద్దీన్, ముహమ్మద్ అన్వర్, షేక్ ఇబ్రహీం, ఎం.ఎ.రషీద్, రవిందర్, ముహమ్మద్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జీవజలం చలం సాహిత్య స్మారకోపన్యాసం

చలం చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పిస్తున్న ప్రముఖులు

రవీంద్రభారతి, మే 20 ప్రభాతవార్త : చలం భావన కన్వీనర్ ప్రముఖ సాహితీవేత్త డా. నాళేశ్వరం శంకరం సభాధ్యక్షతలో జీవజలం చలం సాహిత్య స్మారకోపన్యాస సభ వైభవంగా జరిగింది. చలం పౌరాణిక సాహిత్యం–వస్తు రూపాలపై ఎన్.వేణుగోపాల్, కుప్పిలి పద్మ ప్రసంగించారు. చలం పౌరాణిక నాటిక, నాటకాలలోని కొన్ని ముఖ్యభాగాలను భండారు విజయ, జ్వలిత, అరుణ ధూళిపాల, గడ్డం సులోచన వినిపించారు. డా. ఏనుగు నరసింహారెడ్డి ఆప్తవాక్యంలో నాళేశ్వరం శంకరం తన పరిశోధనను జీవితమంతా విస్తరింపజేశారన్నారు. చలం ఏమిచెప్పారో అందరికీ తెలియాలి. నాటకాల్లోని పౌరాణిక పాత్రల్లో ఆధునిక భావాలున్నాయి. ఆయన భావజాలం చేత విమర్శలు ఎదుర్కొన్నాడు. ఆయన ఆదర్శానికి ఈరోజున్న రిలవెన్స్ కూడా చూడవలసి ఉందన్నారు. చలంను సరికొత్తగా అర్థం చేసుకోవాల్సి ఉందన్నారు. వేణుగోపాల్ చలం పౌరాణిక సాహిత్యం వస్తురూపాలపై ప్రసంగించారు. చలం పౌరాణిక సాహిత్యం ఇప్పటికీ చర్చనీయాంశంగా రాలేదు. పౌరాణిక వస్తువు విశిష్టమైంది. వంద సంవత్సరాలు దాటినా రిలవెన్సీ పెరిగిందన్నారు. రచనాకాలం, ప్రచురణాలతో సమగ్రంగా చలం రచనలను చూడాల్సి ఉందన్నారు. కుప్పిలి పద్మ చలం పౌరాణిక సాహిత్య రూపంపై వస్తు వైవిధ్యంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డా. నందిని సిధారెడ్డి, బైస దేవదాసు, ఎన్.వేణుగోపాల్, శీలా సుభద్రాదేవి, డా. బెల్లంకొండ సంపత్‌కుమార్, గడ్డం సులోచన తదితరులు పాల్గొని చలం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

రాజకీయంగా ఎదిగితే భట్రాజులకు గౌరవం, సమస్యల పరిష్కారం : మాజీ డీజిపి పూర్ణచంద్రరావు

ప్రజాప్రతినిధులను సత్కరిస్తున్న పూర్ణచంద్రరావు, సూర్యారావు , ప్రముఖులు

నాంపల్లి, మే 20 ప్రభాతవార్త : భట్రాజులు రాజకీయంగా ఎదిగితేనే గౌరవం, సామాజిక న్యాయం దక్కుతుందని మాజీ డీజిపి డా. జె.పూర్ణచంద్రరావు అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో బిసి టైమ్స్, బిసి సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భట్రాజు ప్రజా ప్రతిథుల అభినందన సభలో పూర్ణచంద్రరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సభకు బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి సంగెం సూర్యారావు అధ్యక్షోపన్యాసంలో భట్రాజు సమాజం రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా ఎలా ఎదగాలన్న అంశంపై స్పష్టమైన మార్గదర్శకం చేశారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వెలమలెంతమందున్నారో భట్రాజులూ అంతేమంది ఉన్నా అసెంబ్లీలో 13మంది వెలమ ఎమ్మెల్యేలున్నా ఒక్క భట్రాజు ఎమ్మెల్యే కూడా లేదని వాపోయారు. భట్రాజు సమాజం వాక్‌ధార కళలో సాహిత్యంలో గొప్పచరిత్ర ఉన్నా రాజకీయాధికారంలో మాత్రం వెనుకబడిందని ఆవేదన వ్యక్తపరిచారు. ఇతరులను గెలిపించినంతకాలం మన మనుగడ అగమ్యగోచరమేనని హెచ్చరించారు. సాటి బిసి, ఎస్సీ, ఎస్టీలతో చేతులు కలిపి బహుజన రాజకీయ శక్తిగా ఎదిగితేనే భట్రాజులు ఎమ్మెల్యేలు అవుతారని స్పష్టం చేశారు. బహుజన జెండా పట్టుకొని మీరెంతో మీకంతే అన్న అంబేద్కర్, కాన్షీరాం సిద్ధాంతంతో ముందుకుసాగాలని పిలుపునిస్తూ అప్పుడే భట్రాలు రాజులవుతారని తెలిపారు. భట్రాజు యువత విద్య, సంఘటితం, రాజకీయ చైతన్యంతో పైకిరావాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించారు.

తల్లితో సహజీవనం, కూతురిపై లైంగిక దాడి -నిందితుడిపై పోక్సో కేసు నమోదు

అల్వాల్, మే 20 ప్రభాతవార్త: తల్లితో సహజీవనం చేస్తూ ఆమె కూతురిపై కన్నేసిన దుర్మార్గుడు. తల్లీ కూతుళ్ళపై లైంగిక పరమైన వాంచలు తీర్చుకుంటున్న ఓ కామ పిశాచిపై పోలీసులు పోక్సో కేసు నమోదు నమోదు చేశారు. ఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్వాల్ మచ్చ బొల్లారం ప్రాంతంలో నివాసం ఉంటున్న 33 సంవత్సరాలు మహిళ భర్తతో దూరంగా ఉంటూ 15 సంవత్సరాలు కూతురితో నివాసం ఉంటోంది. ఇదే ప్రాంతంలో ఉండే దుర్గా ప్రసాద్(34) కన్ను ఒంటిరి మహిళపై పడింది. మహిళతో సహ జీవనం సాగిస్తున్నాడు. నిందితుడితో పాటుగా మహిళ, మైనర్ బాలిక ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నారు. కూతురిలా చూసుకోవాల్సిన బాలికను కూడా వదలకుండా దుర్గా ప్రసాద్ ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు. కూతురిపై జరిగిన అఘాయిత్యం తెలిసిన మహిళ అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు పోక్సో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళకు అసభ్యకర మెసేజ్‌లతో వేధింపులు

జూబ్లీహిల్స్, మే 20, ప్రభాతవార్తః

మహిళకు ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాల ద్వారా అసభ్యక రంగా వేధింపులకు పాల్పడిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణానగర్ ప్రాంతంలో నివాసించే ఒక మహిళ(38) లేడీస్ టైలర్‌గా పనిచేస్తున్నారు. తన స్నేహితురాలి ఫోన్ నంబర్‌కు కాల్ చేయబోయే సమయంలో పొరపాటున విఘ్నేష్ అలియాస్ విఘ్నాన్ అనే వ్యక్తికి ఆమె ఫోన్ నుంచి కాల్ వెళ్లింది. ఆ వ్యక్తి తాను డాక్టర్‌నని పరిచయం చేసుకుని, అనంతరం ఫోన్ కాల్స్, వాట్సాప్ ద్వారా పరిచయం పెంచుకునేందుకు ప్రయత్నించాడు. కొంతకాలం తర్వాత అతడు అసభ్యకరంగా మాట్లాడటంతోపాటు అసభ్యకర వాట్సాప్ మెసేజ్‌లు పంపడం ప్రారంభించాడు. తనకు కాల్స్ చేయవద్దు అని చెప్పినా పదేపదే ఫోన్‌కాల్స్, మెసేజ్‌ల ద్వారా వేధింపులకు పాల్పడుతూ మానసిక ఇబ్బందులకు గురి చేస్తుండడంతో బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సమ సమాజ్ పార్టీ ఆవిర్భావం

సైఫాబాద్, మే 20 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పోలీసుల కాల్పులకు గురై చావుతో పోరాడి విజయం సాధించిన నాయకుడు, పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బొల్గూరి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో కొత్త రాజకీయ పార్టీ 'సమ సమాజ్ పార్టీ' (ఎస్ఎస్‌పి) ఆవిర్భావం బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ పార్టీ జెండాను, కండువాను ఆవిష్కరించి, మాట్లాడారు. సిపిఐ (ఎం–ఎల్)కు అనుబంధంగా ఉన్న పిడిఎస్‌యుకు తాను మరికొంత మంది నాయకులు రాజీనామా చేసి సమ సమాజ్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిఘటనా పోరాటం, సాయుధపోరాటం సాధ్యం కాదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని విశ్వసించి పార్లమెంటరీ పంథా ద్వారానే రాజ్యాంగ పరిధిలో ప్రజాస్వామిక పద్ధతిలో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి రాజ్యాధికారం ద్వారానే ప్రజలను విముక్తి చేయగలమని, అభివృద్ధి చేయగలమని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. తమ పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటి చేసి తమ పార్టీని అధికారంలోకి తీసుకువస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు బాల్‌రాజ్, అనిల్‌కుమార్, పరుశురామ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

రచయిత్రి చంద్రమోహన్‌కు మాదిరాజు వరలక్ష్మి పురస్కారం

చిక్కడపల్లి మే 20 (ప్రభాతవార్త) : ప్రముఖ రచయిత్రి జలంధర చంద్రమోహన్‌కు మాదిరాజు వరలక్ష్మి పురస్కారం ప్రధానం చేయబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత్రి డాక్టర్ ఈ.భవాని వివరించారు. 22 న చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ని కళాసుబ్బారావు కళావేదికలో ప్రముఖ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ అభినందన 40 ఏళ్ళ పండగ ఉత్సవాలలో భాగంగా మాతృదినోత్సవం మాతృవందనం" పేరిట ఈ సభ జరగనుంది. ప్రముఖ రచయిత్రి శ్రీమతి జలంధర చంద్రమోహన్ కు ప్రతిష్ఠాత్మక మాదిరాజు వరలక్ష్మి పురస్కారం (అభినందన భవాని మాతృమూర్తి) అందజేయనున్నారని తెలిపారు.

సెప్టిక్ ట్యాంక్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

మైలార్‌దేవ్‌పల్లి, మే 20 ప్రభాతవార్త : సెప్టిక్ ట్యాంక్‌లో తేలాడుతున్న గుర్తు తెలియని ఓ వ్యక్తి మృత దేహాన్ని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు స్వాధీనం చేసుకుని ఉస్మానియా మార్చురికి తరలించారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల కథనం ప్రకారం..అవలన్ అన్‌మోల్ కన్‌స్ట్రక్షన్ ప్రక్కన ఉన్న లేబర్ క్యాంప్ ప్రక్క నుంచి దుర్వాసన రావటంతో స్థానికులు వెళ్లి చూడగా ఓపెన్ సెప్టిక్ ట్యాంక్‌కు ఒక వైపు రేకులు కప్పి ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లో గుర్తు తెలియని 35 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం తేలుతూ కనిపించింది. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకుని గుర్తు తెలియని ఆ వ్యక్తి మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియా మార్చురికి తరలించారు. మృతుడి శరీరంపై అమ్మ,దేవా, ఆర్‌ఆర్‌ఆర్,ఎం.రాము అనే పుట్టు మచ్చలు ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తి నలుపు రంగు ప్యాంట్,నలుపు రంగు షర్టు ధరించాడు. ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల సమావేశం

సమావేశంలో పాల్గొన్న బహదూర్‌పుర డిఎంసి అరుణ కుమారి

చార్మినార్, మే 20 ప్రభాతవార్త : పాతబస్తీ బహదూర్‌పుర నియోజకవర్గంలో త్వరలో ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎలక్ట్రాన్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మరియు బహదూర్‌పుర డిఎంసి అరుణ కుమారి ఆధ్వర్యంలో బుధవారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం జరిగింది. సమావేశంలో బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ ఎస్ఐఆర్ ప్రక్రియపై పలు సూచనలు చేశారు. పోలింగ్ బూతులో ఓటర్ల సంఖ్య 1200 నుంచి 1000 వరకు తక్కువగా ఓటర్లు ఉండే విధంగా చూడాలని, 2002, 2025 సంవత్సరాలకు సంబంధించిన ఓటర్ లిస్టలను రాజకీయ పార్టీలకు అందించాలి, ఎస్ఐఆర్‌లో సేకరించిన సమాచారాన్ని ఐదు సంవత్సరాలు పాటు ఈఆర్ఓ కార్యాలయంలో భద్రపరచాలని ఆయన సమావేశంలో కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

చిత్ర రంగంపై ఆధారపడిన వారికి పూర్తి సహకారం అందిస్తా

కూర్మారావుకు నియామక పత్రాన్ని అందజేస్తున్న ప్రముఖులు

సైఫాబాద్, మే 20 ప్రభాతవార్త: ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టిపిసి) తెలంగాణ రాష్ట్ర హెల్త్ కమిటీ నూతన చైర్మన్ ఎస్.కుర్మారావు నియమితులైనారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయనకు ప్రముఖ సినీ నటులు రవీందర్, వనితాచందర్ తదితరులు నియామక ప త్రాన్ని అందజేసి అభినందనులు తెలి యజేశారు. ఈ సందర్భంగా కూర్మారావు మాట్లాడుతూ చిత్ర రంగంపై ఆధారపడిన వారికి తన వంతు సహకారం పూర్తిగా అందిస్తానని చెప్పారు. రాష్ట్ర హెల్త్ కమిటీ చైర్మన్‌గా తనను నియమించడం వల్ల తనపైన మరింతగా బాధ్యత పెరిగిందన్నారు. సినీ నటులు మాట్లాడుతూ ఎఫ్‌టిపిసి ఇండియా గ్లోబల్‌లో ఎంతో ప్రేరు ప్రఖ్యాతలు గడించినది ఈ సంస్థనేని అని కొనియాడారు. ఎఫ్‌టిపిసి ఇండియా అధ్యక్ష, కార్యదర్శులు జంగా చైతన్య, పాకలపాటి విజయ్‌వర్మ మాట్లాడుతూ ఫిల్మ్ టూరిజం అభివృద్ధి చేయడంలో కూర్మారావు తప్పక సఫలీకృతం అవుతారని అశాభావం వ్యక్తం చేశారు. కూర్మారావు ఆరోగ్య రంగంలో గత రెండు దశాబ్దాలుగా వివిధ కార్పొరేట్ హాస్పటల్స్ లో పనిచేసిన అనుభవం, నిర్వహణ కార్యక్రమాల చొరవ తమను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ప్రతి మనిషికి ఆరోగ్యంపై ఎంతో శ్రద్ధ అవసరమని సినీ రంగంలోని 24 క్రాఫ్ట్, చిత్ర రంగంపైన ఆధారపడినవారు వారి కుటుంబ సభ్యులకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఎఫ్‌టిపిసి సభ్యులు జి.మధుకర్, ఎం.ఈశ్వర్‌రావు, తెలంగాణ మీడియా చైర్మన్ కిరణ్ బేజాడి, కోడె చైతన్య, నటి భవనా నల్కర్ పాల్గొన్నారు.

వెంటనే స్వర్ణకార కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

సమావేశంలో నిరసన తెలుపుతున్న స్వర్ణకారులు

సైఫాబాద్, మే 20 ప్రభాతవార్త: రాష్ట్రంలోని 12 లక్షల మంది స్వర్ణకారుల భవిష్యత్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్వర్ణకారుల కార్పోరేషన్‌లను ఏర్పాటు చేసి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం డిమాండ్ చేసింది. పది రోజుల్లోగా ప్రభుత్వం ప్రకటన చేయకపోతే వేలాది మందితో రాష్ట్ర మహాసభ ఏర్పాటు చేసి అసెంబ్లీని ముట్టడిస్తామని సంఘం నాయకులు హెచ్చరించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వింజమూరి రాఘవాచారి, చేపూరి వెంటకస్వామి, కోశాధికారి గొట్టిముక్కల చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వర్ణకారుల కార్పోరేషన్ కోసం గత పది సంవత్సరాలుగా తాము రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి చెప్పులు అరిగిపోయేలా విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణకారులకు పనులు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్వర్ణకారులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు స్వర్ణకారులకు కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచేస్తామని హామీచ్చారని, ఆ హామీని నేటి వరకు అమలు చేయలేదన్నారు. వెంటనే కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి ప్రతి స్వర్ణకారునికి వడ్డీలేని రుణాలు పది లక్షల వరకు ఇవ్వాలని, కార్పోరేషన్‌ను తమ సంఘ నాయకులతో చర్చించి పాలక మండలిని నియమించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి స్వర్ణకారునికి 4 వేలు ఫించెన్ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశం సంఘం రాష్ట్ర కార్యదర్శి రాగిఫణి సతీష్‌కుమార్, కిషన్, సంతోష్, మనోరమ, భీష్మాచారి తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధితో కార్పొరేట్ వైద్యం - ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

అర్హులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

నార్సింగి, మే 20 ప్రభాతవార్త : నిరుపేదలందరూ సీఎం సహాయ నిధి డబ్బులతో కార్పోరేట్ వైద్యం పొందుతున్నారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం గ్రేటర్ హైదరాబాద్ 122.వ,డివిజన్‌కు చెందిన దుద్దు కిరణ్‌కు రూ.60.వేలు, ఇందిరమ్మ కాలనీకి చెందిన మాన్య నాయక్‌కు రూ.60.వేలు, లక్ష్మణ్ నాయక్‌కు రూ.29.వేల సీఎం సహాయ నిధి చెక్కులను మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, సీనియర్ నేత సురేష్‌గౌడ్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పేదలకు పెద్ద రోగాలు వస్తే ప్రాణాలపై ఆశ వదులుకొని దేవుడిపై భారం వేసేవారని, ఇప్పుడు సీఎం సహాయ నిధి డబ్బులు పెద్ద మొత్తంలో ఇస్తుండడం వలన కార్పోరేటర్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకొని ప్రాణాలను రక్షించుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం సహాయ నిధి డబ్బులను పెంచడంతో దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి సహాయం అందడం జరుగుతుందని వివరించారు. ప్రజల ఆరోగ్యం కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, గోపాల్ నాయక్, గోపాల్, స్వామి నాయక్, ప్రభాకర్ పాల్గొన్నారు.

హైదర్షాకోట్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని జిఎంకు వినతి

జలమండలి జిఎంకు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి అధ్యక్షులు మహేష్ యాదవ్.

నార్సింగి, మే 20 ప్రభాతవార్త : హైదర్షాకోట్ డివిజన్ పరిధిలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే జల మండలి అధికారులు స్పందించి నీటి ఇబ్బందులు తొలగించాలని కోరుతూ బిజెపి అధ్యక్షులు మహేష్ యాదవ్ జిఎంకు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వమంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కనీస అవసరమైన మంచినీటి సరఫరాను కూడా చేయలేక చెతికిల పడుతున్నారని పేర్కొన్నారు. ఎండ తీవ్రత పెరుగడంతో ఇళ్లల్లో వేసుకున్న బోర్లన్నీ వట్టిపోయాయని, జల మండలి నీరు ఐదు రోజులకు ఒకసారి వదులడంతో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొందన్నారు. ట్యాంకర్లపైనే ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు నీటి కోసం అల్లాడిపోతుంటే అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జల మండలి అధికారులు కనీసం రెండు రోజులకు ఒకసారైనా మంచినీటిని సరఫరా చేయాలని, లేదంటే ట్యాంకర్ల ద్వారా ఇంటింటికి నీటి సరఫరా చేసి ప్రజల ఇబ్బందులు దూరం చేయాలని మహేష్ యాదవ్ డిమాండ్ చేశారు. జీఎంకు వినతిపత్రం అందజేసిన వారిలో బిజెపి నేత నరేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

రమేష్‌గౌడ్‌ను పరామర్శించిన రాంనర్సింహాగౌడ్

హైదరాబాద్, మే 20,ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎల్ బి నగర్ లోని పవన్ సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఉస్మానియా పరిశోధక విద్యార్థి , టిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోటపోతుల రమేష్ గౌడ్‌ను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్ బుధవారం పరామర్శించారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రికి వెళ్ళి డాక్టర్లను కలిసి రమేష్‌గౌడ్ ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు. ఆయతోపాటు డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్, జంగయ్య, కాటం శివ, ప్రశాంత్ రెడ్డి ఉన్నారు.

హిందూ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

హిందూ సమ్మేళన పోస్టర్‌ను అవిష్కరించిన దృశ్యం

చిక్కడపల్లి మే 20 (ప్రభాతవార్త) :

హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో 23 న గాంధీనగర్ డివిజన్‌లోని ఆంధ్రాకేఫ్ చౌరస్తా వద్ద నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమ పోస్టర్‌ను బుధవారం బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్ ఆవిష్కరించారు. డివిజన్‌లోని శ్రీ ముత్యాలమ్మ ఆలయం ఆవరణలో వినయ్ కుమార్ ఆవిష్కరించి మాట్లాడుతూ హిందూ సమాజంలోని ఐక్యతను చాటిచెప్పేందుకు ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని హిందూ బంధువులు, యువకులు, మహిళలు, వివిధ హిందూ సంఘాల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, వెంకటరమణ, డాక్టర్ చంద్రశేఖర్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు వి. నవీన్ కుమార్, ఆనంద్ రావు, సోమిశెట్టి శ్రీనివాస్, రాధాకృష్ణ, సత్యనారాయణ, శకుంతల, శశికళ పాల్గొన్నారు.

గానసభలో అలరించిన పార్వతీ కల్యాణం హరికథ

భాగవతార్ స్వాములపల్లి చిరంజీవాచార్యులు ను సత్కరిస్తున్న గానసభ అధ్యక్షుడు కళా వీఎస్ జనార్ధనమూర్తి

చిక్కడపల్లి మే 20 ప్రభాతవార్త :

చిక్కడపల్లి త్యాగరాయగానసభ నిర్వహణలో గానసభలోని గుండవరపు హనుమంతరావు కళావేదికపై బుధవారం హరికథా గాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ భాగవతార్ స్వాములపల్లి చిరంజీవాచార్యులు భక్తిభావభరితంగా పార్వతీ కల్యాణం హరికథను వినిపించి భక్తులను, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమానికి గానసభ అధ్యక్షుడు కళా వీఎస్ జనార్ధనమూర్తి అధ్యక్షత వహించారు. హరికథా గానంలో చిరంజీవాచార్యులు తన గళంతో, హావభావాలతో పార్వతీ కల్యాణ ఘట్టాన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు. ఆయనకు మృదంగంపై తారక్, వయోలిన్‌పై అభిరాం అద్భుతమైన వాద్యసహకారాన్ని అందించి కార్యక్రమాన్ని మరింత రక్తికట్టించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారులు, గానసభ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కళాభిమానులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన భర్త రిమాండ్

ముషీరాబాద్, మే 20, ప్రభాతవార్త: భార్యను కత్తితో పొడిచి దారుణంగా హత్య చేసిన భర్తను గాంధీనగర్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. మంగళవారం గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కవాడిగూడలోని ఒక స్పాసెంటర్ వద్ద రాజు అనే వ్యక్తి తన భార్య దెబోరాను హత్య చేసిన విషయం విదితమే. భార్యను చంపిన అనంతరం రాజు అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ నుంచి తరుపరి దర్యాప్తు నిమిత్తం గాంధీనగర్ పోలీసులు రాజును తమ అదుపులోకి తీసుకున్నారు. రాజు నేరం అంగీకరించటంతో, అతని వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తిని, ద్విచక్ర వాహనాన్ని గాంధీనగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాజుపై హత్యా కేసుతో పాటు ఆమ్స్ యాక్ట్‌తో పాటు పలు సెక్షన్‌ల క్రింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు గాంధీనగర్ పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

చార్మినార్, మే 20 ప్రభాతవార్త : పాతబస్తీ పెట్లాబుర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి రెండవ గేటు వద్ద పడి ఉన్నగుర్తు తెలియని 60 సంవత్సరాల ఓ వ్యక్తి మృత దేహాన్ని హుస్సేనీఆలం ఆలం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.....ఈ నెల 16వ తేదీ మధ్యాహ్నం 2 గంటల సమయంలో పెట్లాబుర్జు ప్రసూతి ఆసుపత్రి రెండవ గేట్ వద్ద గుర్తు తెలియని 60 సంవత్సరాల వృద్ధుడు చనిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గుర్తు తెలియని ఆ వ్యక్తి మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియా మార్చురీలో భద్రపరిచారు. మృతుడి దేహంపై నల్ల రంగు ఫ్యాంటు ఉంది. బంధువులు ఎవరైనా ఉంటే హుస్సేనీఆలం పోలీసులను సంప్రదించాలి. ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు : ఎమ్మెల్యే శ్రీగణేష్

అన్నా నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

కంటోన్మెంట్,మే 20 ప్రభాతవార్త: నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో భాగంగా నియోజకవర్గంలోని పలు బస్తీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. గురువారం బాలంరాయి అన్నా నగర్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాల భవనం పై కప్పు పూర్తిగా ధ్వంశమైన దృశ్యాన్ని ఆయన పరిశీలించారు. అదే విధంగా విద్యార్థులకు ప్లే గ్రౌండ్ లేదని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు,టాయిలెట్స్,ఫర్నిచర్, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు సిఎస్ఆర్. నిధులతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా మహవీర్ ఇంటర్నెషనల్ హుడాన్ సంస్థ ప్రతినిధుల సహకారంతో పాఠశాల అబివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గులాబి జెండా : తలసాని

తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన మెట్రో వాటర్‌వర్క్స్ యూనియన్ ప్రతినిధులు

అడ్డగుట్ట,మే 20 ప్రభాతవార్త: జలమండలి విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులు,కార్మికుల సమస్యల పరిష్కారానికి గులాబి జెండా అండా ఉంటుందని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. వచ్చే నెల 6వ తేదీన జరగనున్న వాటర్ వర్క్స్ బోర్డు గుర్తింపు యూనియన్ ఎన్నికల గెలుపుకు బిఆర్ఎస్ అనుబంధ సంఘం ప్రతినిధులు బుధవారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గుర్తింపు ఎన్నికల కోసం తమకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జలమండలి యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎల్లమయ్య, నాయకులు శివశంకర్,నర్సింహ్మా, జ్ఞానేశ్వర్, పాపయ్య,రాంచంద్రారెడ్డి,భూమయ్య,శ్రీనివాస్,అశ్విన్,ఖలీల్ పాల్గొన్నారు.

శ్యాంలాల్ బిల్డింగ్‌లో బోరు మాయం

శ్యాంలాల్ బిల్డింగ్ పరల్ అపార్ట్‌మెంట్‌కు వెళ్లే దారిలో తొలగించిన బోరు.

బేగంపేట మే 20,ప్రభాతవార్త

బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్‌లో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న బోరును కొందరు మాయం చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో సంవత్సరాలుగా పరల్ అపార్ట్‌మెంట్‌కు వెళ్లే దారిలో కుడివైపు చేతిపంపు (బోరు) ఏర్పాటు చేసారు.అప్పట్లో ఇది బస్తీలో ఎవరైనా చనిపోతే ఈ బోరు వద్ద నుంచి నీటిని తీసికెళ్లేవారు.కొందరు స్నానాలు కూడా ఇక్కడే చేసేవారు.అయితే ఇప్పుడు మహాపరినిర్వాణ నిర్మాణం తర్వాత ఈ బోరును అత్యవసర సమయాల్లో మాత్రమే బస్తీ వాసులు ఉపయోగిస్తున్నారు.ఇటీవల కాలంలో రోడ్డు ఆక్రమణలు తొలగించిన తరువాత కొందరు ఇక్కడ ఉండే బోరును మాయం చేసేసారు.దీంతో బస్తీ వాసులు కొందరు కమ్యూనిటీ పోలీసు బేగంపేట గ్రూపులో సైతం బోరు తొలగించిన విషయాన్ని పోస్ట్ చేసారు.సమీపంలోని షాపుల వారు నివాసాల వారు బోరును వినియోగించుకునేవారని,బోరును తొలగించడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు.బోరు ను మాయం చేసిన వారిపై చర్యలు చేపట్టాలని వారు కోరారు.అయితే నీరు సమృద్ధిగా ఉన్న ఇలాంటి బోరును వినియోగంలోకి తీసుకు రావాలని,తిరిగి చేతిపంపు బిగించేలా చూడాలని శ్యాంలాల్ బిల్డింగ్ వాసులు కోరుతున్నారు.

సిసి రోడ్డును ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ జితేందర్‌నాథ్

సిసి రోడ్డు ప్రారంభోత్సవంలో జితేందర్‌నాథ్

అల్వాల్, మే 20 ప్రభాతవార్త: ప్రజావసరాలు మేరకు అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని మాజీ కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. బుధవారం మచ్చబొల్లారం బ్లూ బర్డ్స్ కాలనీలో నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రోడ్డును ప్రజానికానికి అందుబాటులోకి తెచ్చారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో డివిజన్‌కు పూర్తి స్థాయిలో నిధులు మంజూరు అవుతున్నాయని జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. కాలనీ వాసులు ఆయనను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డు రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ గౌడ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్, మే 20 ప్రభాతవార్త: అర్హులందరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో అల్వాల్, మచ్చబొల్లారం, వెంకటాపురం డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు ఆయన చెక్కులు అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ అత్యవసర సమయంలో పేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు అనీల్ కిషోర్, జీకే హనుమంత రావు, వెంకన్న, తోట నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన పతాకావిష్కరణ

అల్వాల్, మే 20 ప్రభాతవార్త: తెలంగాణా రక్షణ సేన పతాకావిష్కరణ బుధవారం అల్వాల్‌లో జరిగింది. టిఆర్ఎస్ నేత శ్రీనివాస్ రావు పార్టీ జెండాను ఎగుర వేశారు. రాష్ట్రంలో పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు మేక లలిత యాదవ్, శ్రీకాంత్ రావు, శశిధర్, ప్రశాంత్ చారి, కోటేశ్వర్ రావు, శోభన్, పద్మజ ఇతరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ప్రజల ఆక్రందనపై స్పందించిన గవర్నర్

-మాధవరం కాంతారావు వినతికి సానుకూలత

కెపిహెచ్‌బి కాలనీ, మే 20, ప్రభాతవార్త

గవర్నర్ శివప్రతాప్ శుక్లాకి వినతిపత్రం అందజేస్తున్న మాధవరం కాంతారావు

స్వచ్ఛభారత్ అభియాన్ ఫౌండర్ చైర్మన మాధవరం కాంతారావు లోక్ భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాని కలిసి, కెపిహెచ్‌బి కాలనీ రోడ్ నెం. 1 నుండి జేఎన్టీయూ వరకు ఉన్న సర్వీస్ రోడ్డులో తీవ్ర ఆక్రమణలు, భద్రతా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. స్థానికంగా 350కి పైగా అక్రమ దుకాణాల వల్ల ఇక్కడి రోడ్లు ఇరుకుగా మారి అత్యవసర వాహనాల రాకపోకలకు సైతం వీలు లేకుండా పోయిందని, అలాగే స్థానికంగా వ్యాపారాలు చేస్తున్న వారి గుర్తింపుపై స్థానికుల్లో తీవ్ర భద్రతా ఆందోళనలు ఉన్నాయని కాంతారావు గవర్నర్‌కు వివరించారు. ఈ సమస్యపై ఇప్పటికే జిహెచ్ఎంసి, ట్రాఫిక్ పోలీస్, డిజిపికి కూడా పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోవడంతోనే తాము గవర్నర్‌ని ఆశ్రయించాల్సి వచ్చిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి. అంజిరెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాస్,కిసాన్ మోర్చా మాజీ ప్రెసిడెంట్ కళ్లెం బాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కెపిహెచ్‌బి కాలనీలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం...

కెపిహెచ్‌బి కాలనీ, మే 20, ప్రభాతవార్త

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీలోని శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ వ్యవస్థాపకులు కుమారస్వామి ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగడానికి ఇటువంటి ఉచిత శిక్షణ శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థ్ పథకం ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తూ ఉపాధి అవకాశాలు పెంపొందిస్తున్నదని పేర్కొన్నారు. కుట్టు శిక్షణ ద్వారా మహిళలు తమ కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగవచ్చని అన్నారు. అనంతరం శిబిరంలో శిక్షణ పొందిన మహిళలు తయారు చేసిన వివిధ రకాల దుస్తులను వడ్డేపల్లి రాజేశ్వరరావు పరిశీలించి వారి ప్రతిభ నైపుణ్యాన్ని అభినందించారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో స్వావలంబన సాధించాలని ఆకాంక్షి ంచారు.అలాగే సమాజ సేవా కార్యక్రమాల్లో నిరంతరం ముందుండే వాసవి కన్యకాపరమేశ్వరి ట్రస్ట్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు, మహిళలు డివిజన్ సీనియర్ బిజెపి నాయకులు రఘురాం, వినోద్ గౌడ్, సూరిబాబు, ప్రేమ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికురాలికి సన్మానం

విజయమ్మను సన్మానిస్తున్న నేతలు

సికింద్రాబాద్, మే 20 ప్రభాతవార్త:

అంబర్‌నగర్ బస్తీలో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికురాలు ఎలుకతూరి విజయమ్మను బౌద్ధనగర్ మాజీ వార్డు సభ్యుడు మంద జగన్ ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. గత పది సంవత్సరాల నుండి ఎప్పటికప్పుడు పారిశుద్ధ పనులు క్రమంతప్ప కుండ, ఎంతో నిజాయితీగా, ఓర్పుతో విధులు నిర్వహిస్తున్నారని ఆమెను పద్మశాలి సంఘం కార్యాలయంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిక్కా దేవదాసు ,చింతకింది మల్లేష్, మంద ఈశ్వర్ ఇతర నేతలు పాల్గొన్నారు.

దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు : ఎమ్మెల్యే తలసాని

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, మే 20 ప్రభాతవార్త: దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం ఐడిహెచ్ కాలనీలోని పార్థివాడలో గల అడవి మైసమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఆయన పాల్గొన్నారు. భక్తి భావాన్ని పెంపొందించే ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఆలయ అభివృద్ధి కి సహకరించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఎమ్మెల్యే వెంట పద్మారావు నగర్ బిఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశ్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, లక్ష్మీపతి, కొత్తూరు వెంకట్, కుమార్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, ప్రేమ్, గజ్జెల శ్రీనివాస్, అబ్బాస్, ఎర్ర విజయ్ శంకర్, కామరాజ్, అమ్మురాజ్, నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

నాలా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణారావు

నాలా పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు...

కూకట్‌పల్లి, మే 20, ప్రభాతవార్త

కూకట్‌లపల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ స్వాన్ లేక్ వద్ద నాలా పనులను బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ప్రధానంగా ఐడిఎల్ వద్ద నిర్మాణం అవుతున్న నాల పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పనులకు సంబంధించి నిధులు విడుదలైనా కూడా ఆలస్యం జరగడంపై అసహనం వ్యక్తం చేయడం జరిగింది. అలాగే స్వాన్ లేక్ అపార్ట్‌మెంట్‌లో పార్కింగ్ వద్ద వర్షం వచ్చినప్పుడు నీరు వచ్చి చేరుతుందని సమస్యను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి స్థానికులు తెలపగా ఆ ప్రాంతాన్ని కూడా పరిశీలించి వెంటనే ఈ పనులు పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాలు బాబురావు, ప్రభాకర్ గౌడ్, ఎస్ఎన్‌డిపి, జిహెచ్ఎంసి, ఎలక్ట్రిక్, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్ అధికారులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఆర్టీసీ మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి మృతి

కంటోన్మెంట్,మే 20 ప్రభాతవార్త: సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లో నివాసం ఉంటున్న ఆర్టీసీ మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. సికింద్రాబాద్, మహేంద్రహిల్స్,రవి కాలనీలో నివాసం ఉంటున్న కొత్త సంజీవరెడ్డి వారం రోజుల క్రితం అనారోగ్యానికి గురి కావడంతో సికింద్రాబాద్ యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం మధ్యాహ్నం గుండెపోటు రావడంతో మృతి చెందాడు. ఆయన 35 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నాడు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్టీసీ చైర్మన్‌గా పనిచేశారు. అదే విధంగా మహేంద్రహిల్స్ రవి కాలనీ సొసైటీ అధ్యక్షునిగా పనిచేస్తున్న కొత్త సంజీవరెడ్డి మృతి చెందడంతో సికింద్రాబాద్, కంటోన్మెంట్, మహేంద్రహిల్స్ పరిసర ప్రాంతాల్లో విషాధ ఛాయలు అలుముకున్నాయి. అయనకు భార్య నందిని రెడ్డి, కూతురు యామిని, కుమారుడు సాయి కౌశిక్ రెడ్డిలు ఉన్నారు.అయన అంత్యక్రియలు శంషాబాద్‌లోని చిన్న గొల్కొండ తమ స్వగ్రామంలో గురువారం జరుగుతాయని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

గోవులను అక్రమ రవాణా చేసే వారిని కఠినంగా శిక్షించాలి : బిజెపి

జగద్గిరిగుట్ట మే20,ప్రభాతవార్త :

కుమార్ యాదవ్‌ను నిర్బంధించిన జగద్గిరిగుట్ట పోలీసులు

హిందువుల ఆరాధ్య దైవమైన గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గో రక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్‌ను వారి నివాసం దగ్గర జగద్గిరిగుట్ట పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ గోవులను అక్రమ రవాణా చేసేవారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. శనివారం మే 16 రాత్రి గోవులతో వెళ్తున్న లారీని గో రక్షక్ దళ్ కార్యకర్తలు అడ్డుకున్నారని దీంతో ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అక్కడకు చేరుకొని ఆ లారీని తీసుకెళ్లడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. హిందువైనా ఎంఐఎం నాయకులైనా చట్టం ఒకే విధంగా ఉండాలని అన్నారు. గోవుల అక్రమ రవాణా చేస్తూ బహిరంగంగా తిరుగుతున్న వారిపై వెంటనే కేసులు పెట్టాలని అన్నారు. గోమాతను కాపాడాలని చెప్పే ప్రభుత్వం అక్రమ రవాణాను ఎందుకు ఆపడం లేదని హిందువుల తరుపున ప్రశ్నిస్తున్నా అన్నారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత గల రాష్ట్ర ప్రభుత్వం ఒకే వర్గానికి కొమ్ముకాస్తూ వారి ఆగడాలను సమర్థించడం సరైనది కాదన్నారు.

కల్లుగీత వృత్తిని ఆధునికరించాల్సిందే : కల్లుగీత కార్మిక సంఘం

ప్రసంగిస్తున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

చిక్కడపల్లి మే 20 (ప్రభాతవార్త) : మారుతున్న కాలానికి అనుగుణంగా తెలంగాణలో సాంప్రదాయ కల్లుగీత వృత్తిలో సమూల మార్పులు తీసుకువచ్చి, ఆధునిక పద్ధతులలో ఈ రంగాన్ని అభివృద్ధి చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రకృతి ప్రసాదించిన కల్లు, నీరా స్వచ్ఛమైనవి మరియు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటి ద్వారా లక్షలాది మంది గీత కార్మికులకు ఉపాధి లభిస్తుందని, చెట్లు ఎవరి భూమిలో ఉన్నప్పటికీ, వాటిపై గీత కార్మికులకే పూర్తి హక్కు ఉంటుందని చట్టం చెబుతోంది. ఈ హక్కుకు ఎలాంటి భంగం కలగకుండా ప్రభుత్వం రక్షణ కల్పించాలి, మారుతున్న పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేలా టాడి బార్ లు, నీరా కేఫ్ లు, ప్రత్యేక స్టాళ్లను ఆధునిక పద్ధతుల్లో ఏర్పాటు చేయాలి. తాటి చెట్లు ఎక్కే విధానంలో కూడా ఆధునిక సాంకేతికతను జోడించి, కార్మికుల భద్రతకు ప్రాధాన్యతనిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలి, తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి సిద్ధంగా లభించిన సుమారు 1 కోటి తాటి, ఈత చెట్ల సంపదపై దాదాపు 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. అయితే ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రస్తుత ఎక్సైజ్ విధానాలు ఈ వృత్తిని దెబ్బతీసేలా ఉన్నాయి.కేవలం ఖజానా నింపుకోవడం కోసమే లిక్కర్ అమ్మకాలను ప్రోత్సహిస్తుండటంతో, ప్రజల ఆరోగ్యానికి నష్టం చేకూర్చే కార్పొరేట్ లిక్కర్ కంపెనీలు కోట్లాది రూపాయలు దండుకుంటున్నాయి. దీనివల్ల కల్లుగీత కార్మికులు ఉపాధి కోల్పోయి వలసబాట పట్టే దుస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా ఉన్న చెట్ల సంపదను, గీత కార్మికుల నైపుణ్యాన్ని వృథా పోనివ్వకుండా కల్లుగీత వృత్తిని బతికించేందుకు ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని, ప్రణాళికలు చేపట్టాలని కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్ చేసారు.

ఆహ్లాదకర వాతావరణం అందేలా పార్కుల అభివృద్ధి : జోనల్ కమిషనర్

అత్తాపూర్ మే20 ,ప్రభాతవార్త : ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావారణాన్ని అందించేందుకు పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.బుధవారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని జనచైతన్య ఫేజ్1, ఫేజ్2, పరమారెడ్డి హిల్స్, సిరిమల్లె కాలనీ ప్రాంతాల్లోని పార్కులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్న మూడు పార్కుల పనితీరును సమీక్షించారు.ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం,చిన్నారుల ఆటలు, మార్నింగ్ వాక్‌కు అనుకూలంగా పార్కులను అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. పార్కులు,కాలనీలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ నరేందర్ గౌడ్, డిప్యూటీ కమిషనర్లు మల్లారెడ్డి,సురేందర్ రెడ్డి,అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మహిళలు

అత్తాపూర్ మే20 ,ప్రభాతవార్త :

యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. బుధవారం దుర్గానగర్‌లో యంజాల నాగేష్ నేత ఆధ్వర్యంలో రోస్ట్ అండ్ ఫైర్స్- ప్రెమ్ నెస్ట్ కేఫ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని రిబ్బన్‌కట్ చేసి స్టోర్‌ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వినియోగదారులకు మన్నికగా, నాణ్యమైన సౌకర్యాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్ ,మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ధనంజయ్, మసూన వెంకటేష్, సరికొండ వెంకటేష్, ప్రేమ్ గౌడ్, కాశి గారి యాదగిరి నేత, భాస్రశ్రీనివాస్ నేత, కళ్లెం లక్ష్మారెడ్డి, బిర్రు రాధాకృష్ణ, కైరం కొండ శ్రీను సన్నావుల రామకృష్ణారెడ్డి యాంజల శేఖర్ నేత, దొంత రాజు నేత, కోట పవన్ కుమార్ నేత, ఎల్లప్ప, అడికె జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, సంతోష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళకు అవకాశాల వేదిక

చిక్కడపల్లి మే 20 ప్రభాతవార్త :

ప్రతి ఇంటి విశ్వాసం, ప్రతి మహిళకు అవకాశాల వేదిక నినాదంతో ముం దుకు సాగితే అవకాశాలు ఉజ్వలంగా ఉంటాయని వక్తలు పేర్కొన్నారు. స్వయం ఉపాధి అవకాశాలపై మహి ళకు టప్పర్ వేర్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఏ విధంగా ఉపాధి అవకాశాలు లభించే అంశంపై సంస్థ ప్రతినిధులు పద్మ సుధా, నిహారికారావు ప్రసంగించారు. పర్యావరణానికి అనుకూలమైన జీవన విధానాన్ని ప్రోత్సహిస్తూ, తమ సంస్థ ఒక బాధ్యతాయుతమైన వస్తు వులను అందబాటులోకి తీసుకువ స్తోందన్నారు. దీంతో పాటు వ్యాపార అవకాశాల ద్వారా మహిళలకు నిరంతరం సాధికారత చేకు రుస్తుందన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT: SANGAREDDY
IA .No. 2664 of 2024 IN A.S.No. 21 of 2022

Between: -
Sikindhar Khand (Died) and Others ...Petitioner/Appellants
AND
Uma Devi and others ...Respondents/Respondents

To
1. Uma DeviW/o. Krishnakanth, aged about 56 years, Occ: House Hold. R/o. Plot No. 107, New Boiguda Central View Apartments, Secundrabad, Hyderabad.
2. Mehraj W/o. Mohd.Mehaboob, aged about 61 years, Occ: House Hold. R/o. H.No. 16-3-766, 2nd Floor, Opp: Murad Cycle Taxi,Chanchalguda ,Dabilpura, Hyderabad. ...Respondents/ Respondents1 and 4

Whereas, the petitionersfiled IA vide I A No.2664 of 2024Restoration Appeal in AS No 21 of 2022 for Petitioner upon the Appellants against you and others in respect of the suit schedule property on the file of the Hon'ble Principal District Judge at Sangareddy and the said IA now stands posted on 11-06-2026 for your appearance.
Hence, you are hereby informed to appear before the Hon'ble Principal District Judgeat Sangareddy on 11-06-2026 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.
(By order of the Court)
MOHD. ZIA -UL-HAUE
K.JAMALI
Advocate
Sangareddy. Cell: 9885069032

తెలంగాణ ప్రభుత్వం
మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్

క్ర.సం.1. నిట్ నెం.: 14/MMC/2026-27, తేదీ: 19.5.2026.
పని పరిధి: "MMC మల్కాజ్‌గిరి జోన్, సర్కిల్-04 మౌలాలీ క్రింద వార్డ్-185 వినాయక్ నగర్‌లోని బండ చెరువు సమగ్రాభివృద్ధి మరియు పునరుద్ధరణ కొరకు డిజైన్‌లు, ప్లాన్‌లు, అంచనాలు, 3డి వాక్ త్రూ BOQలు, టెండర్ డాక్యుమెంట్‌లు, డిజైన్ పర్యవేక్షణ కలిపి DPR తయారీకి కన్సల్టెంట్ యొక్క నియామకం" కొరకు ప్రతిపాదనకు అభ్యర్థన. (రీకాల్). బిడ్స్ స్వీకరణలకు ప్రారంభ/చివరి తేదీ మరియు సమయం: RFP బిడ్ దాఖలు ప్రారంభం (తేదీ మరియు సమయం): 20.05.2026 మ.1.00 వద్ద. బిడ్ దాఖలు చివరి తేదీ : 23.05.2026 మ.1.00 వద్ద. కార్యాలయం పేరు & చిరునామా, ఫోన్ నం: సూపరింటెండింగ్ ఇంజనీర్, మల్కాజ్‌గిరి జోన్, MMC, సెల్ నం: 9154796465.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, మల్కాజ్‌గిరి జోన్, MMC.
DIPR.NO. 2721-PP/CL/ADVT/1/2026-27 తేదీ: 20.05.2026

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, CUM II ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, AT: AT: MALKAJGIRI
O.S.No. 125 OF 2026

Between:
Panduga Renuka, W/o. Late P. Ganesh ...Plaintiff
AND
1. The Tahsildar, Keesara Mandal Medchal Malkajgiri Dist. TS
2. All Concerned ...Defendants
To,
ALL CONCERNED
That the above named Plaintiff had filed the above said suit for Declaration of legal heirs of Panduga Ganesh, who died on 20.12.2017 and the said matter is posted on 04-06-2026. If any person/s are having any claim or objection, then they may appear before the above said Hon'ble Court on 04-06-2026 at 10.30 A.M. either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.
SCHEDULE OF PROPERTY
All that the Immovable property Plot No. 25 & 26 Southern Part, Admeasuring 166 Sq.yards or 139.27 Sq.meters in Sy.No.112, situated Cherlapally village Under GHMC Kapra Circle, Kapra Mandal, Medchal Malkajgiri District Under SRO Uppal, Medchal-Malkajgiri bounded by North: Plot No. 26 Northern Part, South : 30' Wide Road, East :Plot Nos 23 & 24 Southern part, West: Plot No. 157.
// BY THE ORDER OF THE HON'BLE COURT //
M. SREERAMULU, Advocate,
H.No. 5-1, Kundanapally (V), Keesara (M), Medchal- Malkajgiri District. Hyderabad. Cell: 8919107281

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT COURTS: AT KUSHAIGUDA
O.S. No. 273 of 2026
Between:
Moparthi Saritha & Others ... Plaintiffs
And
Tahsildhar Keesara Mandal & All Concerned ... Defendants
To,
2) ALL CONCERNED
Please take NOTICE that the plaintiffs (B. Uma Rao & others) has filed the above Suit for DECLARATION to declare them as Legal Heirs of LATE MOPARTHI SRINIVASA RAO and to declare the Plaintiffs are successors to the Suit Schedule property H.No. 8-14(Old 8-26/1), Plot No. 24 in Survey No's. 250, 251, 252 & 253 admeasuring 133.77 Square Yards or 111.83, Situated at Post office Road, Vikas Nagar Colony, Nagaram, Keesara Mandal, Medchal-Malkajgiri District before the Hon'ble III Addl Junior Civil Judge, Medchal Malkajgiri District Courts at Kushaiguda.
Therefore the General Public are hereby informed that if any person or persons have any objection or interest should appear & file the same before the above said Hon'ble Court on 22/06/2026 at 10:30 Am through counsel or in person failing which the said Suit will be decided on merits.
(By Order)
Hon'ble Judge III Addl Junior Civil Judge, Medchal-Mlakjgiri District Courts at Kushaiguda
M/s K.VEDHAMBER REDDY
ADVOCATES
Office at Shop No.5, Amit Apartments, Defence Colony, Sainikpuri, 500094
Mob: 9885626699

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI AT: MEDIPALLY
O.S. No. 238 of 2026
Between:
1. Sri Raju Goteti, S/O Late Shri Jayarama Rao Goteti, Aged About 64 Years, R/O: H. No. 198, Kartikeya Nagar, Nacharam, Hyderabad, Telangana, 500076
2. Sri Prasad Goteti, S/O Late Shri Jayarama Rao Goteti, Aged About 64 Years, Residing At H. No. 198, Kartikeya Nagar, Nacharam, Hyderabad – 500076 US Address: 4407, Riley way In, Sugarland, Texas, USA, 77479 .... Plaintiffs
AND
1. The Tahsildar, 2-1-94/3, 163, National Highway, Venkateswara Colony, Vijayapuri Colony, Uppal, Hyderabad, Telangana 500039.
2. All concerned ....Defendants
NOTICE
It is hereby informed to all concerned and to the general public that the above-named Plaintiffs have filed O.S. No. 238 of 2026 against you/ all concerned before the Hon'ble I Addl. Junior Civil Judge Medchal-Malkajgiri at Medipally, seeking a declaration of legal status of the Plaintiffs as the Legal Heirs of Late Shri Jayarama Rao Goteti and Late Smt. Sri lakshmi Goteti. The matter is posted on 15.06. 2026 at 10 : 30 AM for your appearance before the Hon'ble Court. You are required to appear either in person or through a duly instructed advocate in case you have any claim, objection, or interest in the subject matter. Failure to appear on the said date will result in the case being decided on its merits. Hence, this Public Notice.
(BY ORDER OF THE HONOURABLE COURT)
SNEHA VARDHANI (TS/ 774 / 2015)
C. AKSHAY KUMAR
VANKADARA AKHILA
B L N SAI SRIKANTH
Advocates
Flat No. 202, Krishna Kasturi Arcade, 68/69, Methodist Colony,Kundanbagh, Begumpet, Hyderabad 500016.
Ph.No.91826 87776

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL MAGISTRATE OF FIRST CLASS:MEDCHAL MALKAJGIRI DISTRICT: AT KUSHAIGUDA
O.S. NO. 310 OF 2026
BETWEEN:
Mithilesh Jha and others ...PLAINTIFFS
AND
1. The Tahsildar, Keesara Mandal
2. All concerned ... DEFENDANTS
To,
All concerned
Please take notice for the all concerned, the above suit is filed by Mithilesh Jha and others for declaration of legal heirs of Sri Late Triveni Jha. If anybody has any objections or claims may please appear before the Hon'ble Court as the matter is posted to 12.06.2026 on the said date at 10:30 A.M either by person or by counsel. If failed to appear on the above said date the matter will be decided in your absence in accordance of law.
// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
M. HRITHIK
ADVOCATE
Flat No. 102, #6-3-663/7/6, Jaffar Ali Bagh, Somajiguda, Hyd - 500082.
Ph. No. 7993371004

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-VII A.M.M, MEDCHAL-MALKAJGIRI DIST., AT MEDCHAL.
E.P. No: 90 OF 2024 IN ABR.CF NO: 798 OF 2022
Between :
M/s Kapil Chits (Hyd) Pvt. Ltd. HABSIGUDA BRANCH, FHKT58F-26 .... Decree Holder
AND
Mr. T. Govind Singh & Others ... Judgment-Debtors
To,
Jdr No:-2 Mr. Yakaiah Devasani, S/o. Somaiah D, Aged About 38 Years, Occ: Store Leader Emp No.9237 Sales- Stores Department Sangeetha Mobiles Pvt Ltd Hyderabad, R/o. H.No:-6-479, Dwaraka Nagar, Near Ramalayam, Chintal, Quthbullapur, Hyderabad, Telangana.
Whereas the above named Decree Holder has instituted a Execution Petition against you for recovery of money of Rs.23,035/- You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 08-06-2026 at 10.30. AM failing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
J. Srinivas Reddy,
N. Vijay Kumar,
K. Anusha,
Advocate's
Medchal

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-VII A.M.M, MEDCHAL-MALKAJGIRI DIST., AT MEDCHAL.
E.P. No: 195 OF 2022 IN ABR.CF NO: 293 OF 2021
Between :
M/s Kapil Chits (Hyd) Pvt. Ltd. KUKATPALLY BRANCH, FKL77F-32 .... Decree Holder
AND
Mr. T. Ravindhar & Others ... Judgment-Debtors
To,
Jdr No:-2 Mallesh Kalluri, S/O. Narsimulu K, Aged About 51 Years, Occ: Propreitor. M/S. Manoj Hospital H.No. 4-34-68 Jagathgirigutta Hyderabad., R/O. H No.4-34-68, Venkateswara Nagar, Jagathgiri gutta, Hyd,Telangana.
Jdr No:-6 Sailu Pothaipally, S/O. Yellaiah P, Aged About 42 Years, Occ: Bussiness., R/O. H.No.4-36-95, R P Colony,Jagathgirigutta, Hyd, Telangana.
Whereas the above named Decree Holder has instituted a Execution Petition against you for recovery of money of Rs.65,349/- You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 15-06-2026 at 10.30. AM failing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
J. Srinivas Reddy,
N. Vijay Kumar,
K. Anusha,
Advocate's
Medchal

కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి

జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ఎల్.బి.నగర్, మే 20 ప్రభాతవార్త: కాలనీలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కొత్తపేట డివిజన్ మారుతి నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహాతోను బుధవారం కలిసి పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. కాలనీలోని పార్కులో మౌలిక వసతులు కల్పించాలని, దశాబ్దాల క్రితం నాటి రోడ్లు పాడయ్యాయని, కొత్త రోడ్లు నిర్మించాలని, డ్రైనేజీ పైప్‌లైన్ మార్చాలని పలు సమస్యల గురించి జోనల్ కమిషనర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నిరంకి రవి, కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీ అరుణ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ లబ్ధిదారులకు లైవ్ లైన్స్ అతేంటికేషన్

ఎల్.బి.నగర్, మే 20 ప్రభాతవార్త: చేయూత పెన్షన్ పొందుతున్న లబ్ధిదారుల కోసం లైవ్ లైన్స్ అతేంటికేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సరూర్‌నగర్ డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ తెలిపారు. పెన్షన్ పొందుతున్న ప్రతి లబ్ధిదారుడు తమ ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత బిల్ కలెక్టర్, టాక్స్ ఇన్స్పెక్టర్లను సంప్రదించి ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. సరూర్‌నగర్ వార్డ్ సర్కిల్ కార్యాలయం, ఆర్కేపురం వార్డ్ వార్డు కార్యాలయం ఆర్కేపురం, కృష్ణానగర్ సంక్షేమ సంఘం భవనాలు, కొత్తపేట వార్డు కొత్తపేట మహిళా భవన్, కొత్తపేట వార్డు కార్యాలయం, గడ్డిఅన్నారం వార్డ్ గడ్డిఅన్నారం వార్డ్ కార్యాలయంలో ఈనెల 28వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. లైవ్ లైన్స్ అతంటికేషన్ ప్రక్రియను పూర్తి చేసుకునేందుకు పెన్షన్ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బాక్స్ డ్రెయిన్‌తో వరద, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

: ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

బాక్స్ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

సైదాబాద్, మే 20 ప్రభాతవార్త: చంపాపేట డివిజన్ పద్మానగర్ కాలనీ వద్ద ఆగిపోయిన బాక్స్ డ్రెయిన్ పనులను వెంటనే ప్రారంభించాలని ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అధికారులకు సూచించారు. బాక్స్ డ్రెయిన్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమయ్యే లోగా పనులు పూర్తి చేయాలని, ధ్వంసమైన మ్యాన్‌హోల్స్ స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ట్రంక్‌లైన్ పద్మానగర్ కాలనీ, పద్మా ఎన్‌క్లేవ్, ఉదయ్‌నగర్‌ల గుండా ఎంఆర్ఆర్ కాలనీ ప్రాంతాల ట్రంక్‌లైన్‌కు అనుసంధానమవుతుందని అన్నారు. బాక్స్ డ్రెయిన్ పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు వరదనీరు, మురుగునీటి నుంచి శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గండికోట శ్రీనాథ్, సుంకోజు కృష్ణమాచారి, చీర శ్రీనివాస్, కాలనీవాసులు జయవర్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బద్రినాథ్, శ్రవణ్ కుమార్, నాగేష్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపాలని వినతి

తుర్కయంజాల్ మే 20(ప్రభాతవార్త) రంగారెడ్డి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు , సహకార బ్యాంకుల పాలకవర్గాలకు వెంటనే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సహకార అధికారికి తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం పి ఐ సి (పర్సనల్ ఇన్చార్జి కమిటీ) అధ్యక్షునికి కొత్త కుర్మా సత్తయ్య కు వినతిపత్రం అందజేశారు. బిజెపి పార్టీ నాయకులతో కలిసి 53, 56 డివిజన్ల తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహా రెడ్డి, సహకార బ్యాంకు వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వద్దగోని పాపయ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు బచ్చి గళ్ళ రమేష్, కొంద్రు పురుషోత్తం పాల్గొని, రైతులతో గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదేళ్ల పదవీకాలం ముగిసి ఏడాది గడుస్తున్నా కొత్త ఎన్నికలు నిర్వహించకుండా, పాత పాలకవర్గాలను రద్దు చేసి నామినేటెడ్ వ్యక్తులతో, అడ్హక్ కమిటీలతో నడపడం సహకార వ్యవస్థకే గొడ్డలిపె ట్టు అని మండిపడ్డారు. నామినేటెడ్ పద్ధతి సరికాదని, వెంటనే పారదర్శకంగా ఎన్నికలు జరపాలని గౌరవ హైకోర్టు ఆదేశించినా ప్రభుత్వం కాలయాపన చేయడం కోర్టు ధిక్కరణే అవుతుందని స్పష్టం చేశారు. సహకార రంగంపై ఆధారపడిన 30 లక్షల మంది సభ్యులు, ముఖ్యంగా రైతు కుటుంబాల సంక్షేమం కోసం, రుణాలు సకాలంలో అందడం కోసం వెంటనే ఎన్నికలు నిర్వహించే వరకు బీజేపీ పోరాడుతుందని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల ప్రేమ్, మైలారం బాబు, నందగిరి సురేష్, సింగిరెడ్డి రాంరెడ్డి, యటెల్లి శేఖర్ రెడ్డి, గుండా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ మనుచౌదరితో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ బేటి

ఉప్పల్, మే 20 ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరితో బుధవారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ బేటి అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న జనాభా లెక్కల సేకరణ, త్వరలో ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ సంబంధించిన పలు విషయాలను కలెక్టర్‌తో చర్చించారు. ఎస్ఐఆర్ కారణంగా ఎదురుకానున్న సమస్యలు, జరుగుతున్న తీరుతన్నులు, సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఎన్వీఎస్ఎస్ పభాకర్, డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, బుద్ది శ్రీనివాస్ , ఎం.కాంతారావు, గొరిగె కృష్ణ ,తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.8.36 కోట్లతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

రామంతాపూర్, మే 20 ప్రభాతవార్త : రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలో రూ.8.36 కోట్ల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గాన్ని కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ, వర్షపు నీటి నిల్వలు, చెరువుల పరిరక్షణ, కాలనీల మౌళిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. వెంకట్‌రెడ్డినగర్, రాంరెడ్డినగర్ వద్ద బాక్స్ కల్వర్ట్ నిర్మాణం, ఇందిరానగర్‌లో చిన్న చెరువు సమీపంలో భారీ బాక్స్ డ్రైన్ నిర్మాణం, నేతాజీ నగర్‌లో స్టామ్ వాటర్ డ్రైన్, పాత రామంతాపూర్ ప్రాంతంలో డ్రైన్ల పునర్నిర్మాణం, వాసవి నగర్ నుండి ఎస్టీపీ వరకు బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులు చేపడుతున్నామని తెలిపారు. దీంతోపాటు భవాని నగర్‌లో షెడ్ నిర్మాణం, పెయింటింగ్, ఫ్లోరింగ్ పనులు, అంబేద్కర్ సేవా సంఘంలో స్టోర్ రూమ్ నిర్మాణం, రాజేంద్ర నగర్ శ్మశాన వాటిక ప్రహరీ గోడ మరమ్మతులు, పెయింటింగ్, ఇందిరానగర్ ఈద్గా వద్ద వెయిటింగ్ హాల్, స్టోర్ రూమ్ నిర్మాణం తదితర పనులు చేపడుతున్నామని తెలిపారు. రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ మధురా నగర్ నుండి వివేక్ నగర్ వరకు సిసి రోడ్డు నిర్మాణం, సాయిరామ్ కాన్వెంట్ స్కూల్ నుండి యాదయ్య హోటల్ వరకు సిసి రోడ్డు, రాంరెడ్డి నగర్‌లో పలు వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణం, సాయి కృష్ణ కాలనీలో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. వాసవి నగర్ నుండి ఎస్టీపీ వరకు చేపట్టనున్న బాక్స్ డ్రైన్ నిర్మాణానికి రూ. 1.99 కోట్లు, ఇందిరానగర్ చిన్న చెరువు సమీపంలోని బాక్స్ డ్రైన్‌కు రూ.98 లక్షలు, సిసి రోడ్ల నిర్మాణాలకు కోట్ల రూపాయల నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ వెన్నెలగౌడ్, ఎఇ శ్వేతశ్రీ, బిఆర్ఎస్ నాయకులు పనుల ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వరావు, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, సూరం శంకర్, చాంద్ పాషా, జహంగీర్, ప్రశాంత్ గౌడ్, ముత్యాల మధు, మనీష్, శంకర్ అన్న, సమీర్, మహేందర్, వెంపటిశ్రీను, సాలార్, మారుతీ, మున్నా, ప్రేమ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి : చైర్మన్ ముత్తినేని వీరయ్య

వికలాంగుల చట్టాలు సంక్షేమ పథకాలపై రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, చిత్రంలో ఎన్పిఆర్డి రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్, ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య, కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి శశికల తదితరులు

మలక్ పేట, మే 20, ప్రభాతవార్త: వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని వికలాంగుల సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యం లో మే 2931 తేదీల్లో భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరుగుతున్న వికలాంగుల చట్టాలు సంక్షేమ పథకాలపై రాష్ట్ర సదస్సు పోస్టర్ ను మలక్ పేట్ లోని వికలాంగుల కార్పొరేషన్ కార్యాలయంలో ఎన్పిఆర్డి రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్, ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య, కోశాధికారి ఆర్. వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి శశికల, హైదరాబాద్ సౌత్ జిల్లా అధ్యక్షులు రాజు, జిల్లా ఉపాధ్యక్షులు గౌడ్ లతో కలిసి టీవీసీసీ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా టీవీసీసీ చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమనికి కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో 5 శాతం రిజర్వేషన్స్ అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. ప్రభుత్వం భర్తీ చేస్తున్న ఉద్యోగ నియామకాల్లో 4 శాతం వికలాంగులకు కేటాయిస్తున్నామని, మొదటి సారి పోలీస్ రిక్రూట్మెంట్ లో 4 శాతం వికలాంగులకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లల్లో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం చేసిందని అన్నారు. 40 శాతం వైకల్యం కలిగిన వారికి సహాయ పరికరాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 7920 మందికి సహాయ పరికరాలు పంపిణీ చేశామని తెలిపారు. వికలాంగులలో ఆర్థిక సాధికారత సాధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 18,000 స్వయం సహాయక గ్రూప్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ఉపాది హామీ పథకంలో 150 రోజులు పని వికలాంగులకు కల్పిస్తున్నామని అన్నారు. బాలభరోసా పేరుతో పుట్టిన ప్రతి పిల్లవానికి అంగవైకల్యం నిర్ధారణ పరీక్షలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం చేసిందని తెలిపారు. వికలాంగులపై వేధింపులు, వివక్షత పాటిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం చేసిందన్నారు. ప్రభుత్వం వికలాంగుల కోసం అమలు చేస్తున్న చట్టాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వికలాంగులలో అవగాహన కల్పించేందుకు ఎన్పిఆర్డి చట్టలపై అవగాహన కల్పించడానికి చేస్తున్న కృషి అభినందనియమని పేర్కొన్నారు. ఎన్పిఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం పోరాడుతూనే, చట్టాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడానికి ఎన్పిఆర్డి కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర సదస్సులో 2017 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్, నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్, ఐక్య రాజ్య సమితి హక్కుల ఒప్పంద పత్రం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జీవోలపై అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. పెన్షన్ రూ. 6000 లకు పెంపు, విద్యా, ఉపాది, వికలాంగుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. సదస్సు ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, టీవీసీసీ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ఎన్పిఆర్డి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నంబురాజన్, ఐద్వా సీనియర్ నాయకురాలు టి. జ్యోతి తదితరులు హాజరు అవుతున్నారని తెలిపారు. సదస్సుకు 33 జిల్లాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని పేర్కొన్నారు. సదస్సులో వికలాంగులు అధిక పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మైనర్ల డ్రైవింగ్‌పై మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

-వేలాది కేసులు నమోదు..

రూ.3.96 లక్షల జరిమానా విధింపు

నేరేడ్ మెట్, మల్కాజ్‌గిరి కమిషనరేట్ , మే 20, ప్రభాతవార్త : రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు మోటార్ వాహనాల చట్టం అమలును కట్టుదిట్టం చేసే దిశగా మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు బుధవారం కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ట్రాఫిక్ జోన్లు-1, 2 పరిధిలోని అన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లలో ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ శ్రీమతి బి. సుమతి ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీసీపీ ట్రాఫిక్-1, డీసీపీ ట్రాఫిక్-2 పర్యవేక్షణలో నిర్వహించిన ఈ డ్రైవ్‌లో ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది విస్తృతంగా పాల్గొన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ రహదారుల్లో ప్రత్యేక బృందాలను మోహరించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై మొత్తం 987 కేసులు నమోదు చేసి రూ.3,96,900 జరిమానా విధించారు. అలాగే మైనర్లు వాహనాలు నడిపిన ఘటనల్లో 59 కేసులు నమోదు చేశారు. మైనర్ డ్రైవింగ్‌కు సంబంధించిన అన్ని కేసులను చార్జ్‌షీట్ దాఖలు చేసి న్యాయస్థానానికి పంపనున్నట్లు పోలీసులు వెల్లడించారు. అనుమతి లేకుండా, తగిన శిక్షణ లేకుండా వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని పోలీసులు హెచ్చరించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, వారికి అవసరమైన పరిపక్వత, ట్రాఫిక్‌పై అవగాహన, నియంత్రణ సామర్థ్యం లేకపోవడం వల్ల ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, వాహన యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. మైనర్ల చేత వాహనాలు నడిపించేందుకు అనుమతించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్స్ కలిగిన వ్యక్తులే వాహనాలు నడపాలని, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ద్వా రానే రోడ్డు భద్రత సాధ్యమని మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీ సులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

చిత్తశుద్ధితో ప్రజాసమస్యలను పరిష్కరిస్తున్నాం : నవారు మల్లారెడ్డి

పిచ్చి మొక్కలు, చెత్తా చెదారాన్ని తొలగింపు పనులను కాలనీవాసులతో కలిసి పరిశీలిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నవారు మల్లారెడ్డి

సరూర్‌నగర్, మే 20 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నామని జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని నాదర్‌గుల్ డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నవారు మల్లారెడ్డి స్పష్టం చేశారు. డివిజన్‌లోని అల్మాస్‌గూడ శ్రీశ్రీ హోమ్స్ కాలనీలో అంతర్గత రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలతో పాటు చెత్తా చెదారాన్ని తొలగించే పనులను బుధవారం ఆయన కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి పరిశీలించారు. కాలనీలో పారిశుధ్య సమస్యలు, విచ్చలవిడిగా పెరిగిన పిచ్చి మొక్కల వల్ల సమస్యలు పెరిగి పాముల బెడదతో పాటు దోమల బెడద ఉండడంతో కాలనీవాసులు మల్లారెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ మేరకు మల్లారెడ్డి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కెఎల్ఆర్‌కు తెలియజేయడంతో స్పందించిన ఆయన బడంగ్‌పేట్ సర్కిల్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో సర్కిల్ అధికారులు జెసిబితో కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఇందులో భాగంగా చెత్తా చెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించి కాలనీలో పారిశుధ్య సమస్యలు పరిష్కరించారు. ఈ పనులను కాలనీ సభ్యులతో కలిసి పరిశీలించిన మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించడానికి తన వంతు శాయశక్తులా కృషి చేస్తున్నామని వెల్లడించారు. కాలనీవాసులు సైతం హర్షం వ్యక్తం చేస్తూ సమస్యలు పరిష్కరించిన కెఎల్ఆర్, మల్లారెడ్డితో పాటు బడంగ్‌పేట్ డిసి సమ్మయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిఎల్ఎన్‌రెడ్డి, అనిల్, బబ్లూ, హరికృష్ణ, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీ సురక్ష యాప్‌లో పని మనుషుల వివరాలు : ఏసిపి వెంకట్‌రెడ్డి



ఉప్పల్ భగాయత్‌లో సురక్ష సమావేశంలో ప్రసంగిస్తున్న ఏసిపి వెంకట్‌రెడ్డి, సిఐ రవికుమార్ తదితరులు

ఉప్పల్, మే 20 ప్రభాతవార్త : ఇటీవల కాలంలో రాష్ట్రంలో నేపాలీ గ్యాంగ్ ఆగడాల దృష్ట్యా ప్రతి ఒక్కరు మీ సురక్ష యాప్‌లో పని మనుషుల వివరాలు నమోదు చేయాలని ఉప్పల్ ఏసిపి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ భగాయత్‌లో కాలనీవాసులతో మీ సురక్ష యాప్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలో పలు చోట్ల పని చేస్తున్న ఇండ్లకే కన్నం వేయడం, ఇంటి ఓనర్లను చంపడం వారికి పరిపాటిగా మారిందని, ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీసు శాఖ మీ సురక్ష యాప్ లాంచ్ చేసిందని తెలిపారు. ఈ యాప్‌లో ఇంటి పని మనుషుల వివరాలు నమోదు చేయడం వలన ఏదైనా దోపిడి జరిగినపుడు లేదా ఇంకేదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకున్నప్పుడు నిందితులను పట్టుకోవడం సరళీకృతం అవుతుందని తెలిపారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఉప్పల్ ఏసిపి పరిధిలోని కాలనీలో అక్కడి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైం సిఐ రవికుమార్, ఎస్ఐ మాధవరెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

ఆదర్శ కాలనీగా ఉప్పల్ భగాయత్ : రజితరెడ్డి

ఉప్పల్ భగాయత్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, మే 20 ప్రభాతవార్త : ఉప్పల్ భగాయత్‌లో రూ.10 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యతలో ఎక్కడా రాజీ పడొద్దని కాంట్రాక్టర్లకు, అధికారులకు స్పష్టం చేశారు. త్వరలోనే మల్టీ లెవెల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం, కాలనీవాసుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణం, పార్కులు, డ్రైనేజీ, వీధి దీపాలు దశల వారీగా పూర్తి చేస్తామని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి భగాయత్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఉప్పల్ భగాయత్‌ను నియోజకవర్గంలోనే ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నేతలు ఈగ సంతోష్, నిధానకవి సుధాకర్, పూజల ప్రభాకర్, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవిరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, అనిల్ కుమార్, బాల్ రెడ్డి, అల్వాల భాస్కర్, డి. భీమ్ సేన్, పస్తం శ్రీరాములు, ఈగ నవీన్, ఎం. చంద్రారెడ్డి పాల్గొన్నారు

ఆసరా పింఛన్‌దారులు ఇ కేవైసీ చేయించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల, చిత్రంలో సైదాబాద్ చార్మినార్ మండల తాహసిల్దార్లు మణిపాల్ రెడ్డి, నిహారిక తదితరులు

మలక్ పేట, మే 20, ప్రభాతవార్త: ఆసరా పింఛన్ దారులు ఈ కేవైసీ చేయించుకోవాలని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. చార్మినార్ మండల కార్యాలయంలో పలువురు ఆసరా పింఛన్ దారులతో ఎమ్మెల్యే బలాల మాట్లాడారు. ఈ సందర్భంగా చార్మినార్ మండల కార్యాలయంలో సైదాబాద్, చార్మినార్ మండల తహసిల్దార్లు మణిపాల్ రెడ్డి నిహారికలతో కలిసి ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ ఆసరా పింఛన్ దారుల కోసం మలక్ పేట నియోజకవర్గంలోని పాలు ప్రాంతాలలో ఇ కేవైసీ చేయించుకోవడం కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది, నాయకులు, పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబుతో మాజీ కేంద్ర మంత్రి సర్వే బేటి

మంత్రి శ్రీధర్‌బాబుని కలిసి సత్కరిస్తున్న మాజీ కేంద్ర మంత్రి సర్వే, మేకల శివారెడ్డి తదితరులు

ఉప్పల్, మే 20 ప్రభాతవార్త : రాష్ట్ర మంత్రి డి.శ్రీధర్ బాబుతో బుధవారం మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ బేటి అయ్యారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఐటి మంత్రి శ్రీధర్ బాబును కలిసి పలు అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలు అవుతున్న పలు ప్రభుత్వ పథకాల తీరు, ఇతర అంశాలను చర్చించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, కట్టా జనార్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు : ఆరుణ్ పటేల్

వెంకట్‌రెడ్డినగర్‌లో డ్రైనేజీ సమస్యలను పరిశీలిస్తున్న యూత్ కాంగ్రెస్ నేత అకారపు అరుణ్ తదితరులు

రామంతాపూర్, మే 20 ప్రభాతవార్త : వెంకటరెడ్డినగర్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం డివిజన్ పరిధిలో డ్రైనేజీ పైప్‌లైన్, మ్యాన్ హోల్ కవర్లు ఇతర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని, డ్రైనేజీ మ్యాన్‌హోల్స్, రిపేర్ చేయడం, విరిగిన పాత కవర్ల స్థానంలో కొత్త మ్యాన్ హోల్ కవర్లను ఏర్పాటు చేయాలని కోరారు. డివిజన్‌లో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు కోసం అంచనాలు వేయాలని సూచించారు. దీనిపై జలమండలి జిఎం సంతోష్ కుమార్ దృష్టికి తీసుకుని రావడంతో వెంటనే స్పందించి పనులు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ నేతలు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో యువతి అదృశ్యం



నేరేడ్ మెట్, మే 20, ప్రభాతవార్త కుటుంబ కలహాలతో ఓ మహిళా అదృశ్య మైన సంఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భగత్‌సింగ్ నగర్‌కు చెందిన మెరుగు మానస (20) తన భర్త పూజారి రమేష్‌తో కుటుంబ విషయాలపై జరిగిన చిన్నపాటి గొడవను మనస్సులో పెట్టుకుని ఈ నెల 18న మల్కాజిగిరి ప్రేమ్‌నగర్‌లో ఉన్న అత్తగారి ఇంటి నుంచి తన తల్లి ఇంటికి నేరేడ్‌మెట్ భగత్‌సింగ్ నగర్‌కు వచ్చింది. అనంతరం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ ఘటనపై మిస్సింగ్ మహిళ భర్త పూజారి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరేడ్‌మెట్ పోలీసులు మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

మలిదశ ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇచ్చిన కెటిఆర్

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న సతీష్‌యాదవ్

ఎల్.బి.నగర్, మే 20 ప్రభాతవార్త: మలిదశ ఉద్యమంలో అనేక పోరాటాలు చేసిన తెలంగాణ ఉద్యమకారులకు మాజీమంత్రి కేటీఆర్ గుర్తింపునిస్తూ పెద్దపీట వేయడం శుభ పరిణామం అని మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు జి.సతీష్‌యాదవ్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమకారులను ప్రత్యేకంగా గుర్తింపు తీసుకువచ్చి కేటీఆర్‌తో వేదిక మీద ప్రత్యేకంగా ఉద్యమకారులని కూర్చోబెట్టి, ఉద్యమకారుని గుర్తించినందుకు కృతజ్ఞతగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మలిదశ ఉద్యమకారులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కష్టపడ్డ ప్రతి ఉద్యమకారునికి గుర్తింపునియడం శుభ పరిణామం అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన కార్యకర్తలు, ఉద్యమకారులు అందుబాటులో ఉండి ప్రజాసమస్యలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఎండగడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా గతంలో కేసీఆర్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పథకాలు ప్రజలకు అందకుండా ఎందుకు విస్మరించిందో ఒక వేదిక ద్వారా ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్‌యాదవ్, జగదీష్‌యాదవ్, శైలజ, ఉదయ్‌గౌడ్ రాగిరి, మల్లెపాక యాదగిరి, మధుగౌడ్, స్కైలాబ్, శ్యాంసుందర్‌రెడ్డి, ఉద్యమకారులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు చేయుతనివ్వాలి : మనీష్ గౌడ్

మానసిక వికలాంగులకు అన్న దానం చేస్తున్న మనీష్ గౌడ్

వనస్థలిపురం మే 20, ప్రభాతవార్త ఎల్ బి నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఎల్ బి నగర్ యువనాయకులుముద్దగౌని మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో సాహెబ్ నగర్ డివిజన్ గౌతమి నగర్ కాలనీలోని శాంతినికేతన్ మానసిక వికలాంగుల ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో శాంతినికేతన్ ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీ బాలేశ్వర్ గారు, శాండీ, సోను యాదవ్, ఆశీష్ చౌదరి, సన్నీ, అంజి, వంశీ, గౌతమ్, సాయి ఉన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నేరేడ్ మెట్ మే 20, ప్రభాతవార్త సీఎం రిలీఫ్ ఫండ్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర సమయాల్లో ఆర్థిక భరోసా కల్పిస్తోందని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. మచ్చబొల్లారం డివిజన్‌కు చెందిన సీతాలక్ష్మికి రూ.9,500 అందజేశారు. అల్వాల్ డివిజన్ లో నిహారికకు రూ.31,500, గోవింద్‌రాజ్‌కు రూ.60 వేల, శ్రీలక్ష్మికి రూ.60 వేల చెక్కులు పంపిణీ చేశారు. వెంకటాపురం డివిజన్‌లో ప్రియ అగర్వాల్‌కు రూ.42,500, నరసింహకు రూ.40,500, గౌతం బాబుకు రూ.60 వేల, జ్యోతి వెంకటేష్‌కు రూ.19 వేల, వడ్ల పనీంద్రాచారికి రూ.48 వేల మంజూరయ్యాయి. నేరేడ్మెట్ డివిజన్‌లో శశికుమార్‌కు రూ.29 వేల, విజయ్ భాస్కర్ రెడ్డికి రూ.23 వేల, విశాలాక్షికి రూ.60 వేల, ప్రమీలకు రూ.60 వేల, షకీరా బికి రూ.27,500, శిరీషకు రూ.31 వేల, బాలగోవింద్‌కు రూ.60 వేల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జీకే హనుమంతరావు, అనిల్ కిషోర్ గౌడ్, జేపీసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, కారం చాంద్, చిందం శ్రీనివాస్, శంకర్ రావు, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, శరణ్ గిరి, రాజేష్ గౌడ్, నవీన్ రాజు, కుమార్, గంగాధర్, ప్రశాంత్ రెడ్డి, విక్రమ్ శోభా తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నేతల ముందస్తు అరెస్టు



అత్తాపూర్ మే20 ,ప్రభాతవార్త : బక్రీద్ పండుగ సందర్భంగా సనత్ నగర్ లో నిర్వహిస్తున్న ఆవుల సంతను తొలగించాలని రాష్ట్ర ప్రభుతానఇన్ని పలువురు బిజెపి నేతలు విజ్ఞప్తి చేశారు. బిజెపి పార్టీ నేతలు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున సనత్ నగర్‌లో నిర్వహించే ఆవుల జాతరకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో నగరంలోని బిజెపి శ్రేణులను పోలీసులు ఎక్కడికి అక్కడ ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. రాజేంద్రనగర్ బిజెపి నాయకులు వై.శ్రీధర్ గోశామహల్ గోల్కొండ ప్రబరి ,ఎం కొమురయ్య రంగారెడ్డి రురల్ జిల్లా ఉపాధ్యక్షుడు పి. మల్లేష్ యాదవ్ జిల్లా కార్యదర్శి జోగి చేవెళ్ల ఎస్సీ మోర్చా ఇంచార్జి గుంజ బాబు రావు మాజీ అదేక్షుడు రాజు లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగకు సనత్ నగర్ ఎద్దుల సంత నుంచి భారీ స్థాయిలో పశువులను కబేలాలకు తరలిస్తున్నారు. దీని కారణంగానే సనత్ నగర్ లోని పశువుల సంతను తొలగించాలని చేశారు.